విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 267 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 2 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 267 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 2 SATURDAY NOVEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

## జగన్ -షర్మిల వివాదం వేళ హైకోర్టు బిగ్ ట్విస్ట్




అమరావతి: ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్, ఆయన సోదరి, పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల మధ్య సాగుతున్న ఆస్తుల వివాదం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది. ఈ సందర్భంగా వైఎస్ కుటుంబ ఆస్తులు షర్మిలకు దక్కుతాయా లేదా వైఎస్ జగన్ కే చెందుతాయా అన్న చర్చలు కొనసాగుతున్నా యి. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇవాళ మరో కీలక కేసులో దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది. ముఖ్యంగా పెళ్లయిన ఆడపిల్లల హక్కులపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు జగన్-షర్మిల వివాదంలో కీలకంగా మారబోతున్నాయి. రాష్ట్రంలో కారుణ్య నియామకాల విషయంలో పురుషులకు, మహిళలకు వ్యత్యాసం ఉంటుందని, తల్లితండ్రుల కుటుంబంతో వేరయిన తర్వాత ఆడ పిల్లలకు వారి ఆస్తుల్లో హక్కు ఉండదనే చర్చ జరుగుతున్న వేళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ముఖ్యంగా కారుణ్య నియామకాలు చేపట్టే విషయంలో లింగ భేదం ఉండదని, తల్లితండ్రుల కుటుంబంతో పెళ్లితో వేరయినంత మాత్రాన ఆడపిల్లకు హక్కులు ఉండవనే వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. కారుణ్య నియామకాల్లో పురుషుడు, మహిళలను వేర్వేరుగా చూడాలన్న వాదన సరికాదని హైకోర్టు తేల్చిచెప్పింది. తల్లితండ్రుల కుటుంబంలో కుమార్తె స్థానాన్ని పెళ్లి అంతం చేయదని వెల్లడించింది. పెళ్లయిన కూతురు తమ తల్లితండ్రుల కుటుంబంలో సభ్యురాలు కాదనడం అనలేరని పేర్కొంది. కారుణ్య నియామకాల్లో కుమారుడు, కుమార్తెలను వేర్వేరుగా పరిగణించలేమని, ఆడపిల్లలు పెళ్లయినా, కాకున్నా జీవితాంతం పేరెంట్స్ కుటుంబంలో భాగమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఏపీలో వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఆస్తుల వివాదం నెలకొన్న వేళ వైఎస్ కుటుంబ ఆస్తులపై చర్చ జరుగుతోంది.

# తప్పు చేసిన వారిని వదిలిపెట్టను.. రాజకీయ కక్షసాధింపులకు పోను: చంద్రబాబు

ఈదుపురం: మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. "మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం.

**పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చు..**

ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదే. అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం.



ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించాం.

**బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తా..**

ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తాం. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తా. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన ప్రజల కోసం అనునిత్యం కష్టపడతాం. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత్త డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చింది. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం" అని చంద్రబాబు వివరించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మాది మంచి ప్రభుత్వమే.. కానీ మెతక ప్రభుత్వం కాదు: పవన్ కళ్యాణ్

జగన్నాథపురం: 'దీపం 2.0' కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏలూరు జిల్లా జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన సభలో పవన్ మాట్లాడారు. "ప్రజలు మాపై భరోసాతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేసి మాపై ఎంతో బాధ్యత పెట్టారు. వైకాపా చేసిన దోపిడీ కారణంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి. వైకాపాను ప్రజలు తరిమికొట్టినా, కేవలం 11 సీట్లకే పరిమితమైనా వారి నోళ్లు ఆగడం లేదు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడితే అది మాట్లాడుతాం అంటే మాత్రం చూస్తూ ఊరుకోం. మాది మంచి ప్రభుత్వమే కానీ



మెతక ప్రభుత్వం కాదని వైకాపా నేతలు గుర్తు పెట్టుకోవాలి. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రతి విషయాన్ని గమనిస్తోంది. ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటాం.

**షర్మిలకు రక్షణ కల్పిస్తాం..**

జగన్ సోదరి షర్మిల.. 'నా ప్రాణాలకు రక్షణ కావాలి. అదనంగా సెక్యూరిటీ కల్పించాలి అని అడిగారు. అమ్మా.. మీ అన్న కల్పించలేకపోయాడేమో కానీ.. మీ ప్రాణాలకు కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. ఒక బాధ్యతగల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. మీరు అప్పీల్ చేసుకోండి.. సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం.

## దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకే జగన్ తాపత్రయం

విశాఖపట్నం: దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శిం చారు. ఆ పార్టీ మునిగిపోయిన నావ అని..ఒకరిద్దరు కూడా అందులో మిగలరని చెప్పారు. విశాఖపట్నం లోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ సాధ్యం కాదన్న వైకాపా నేతలు ఇప్పుడు చూస్తున్నారా? అని వ్యాఖ్యానిం చా రు. "భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో భోజనం ఉచితంగా అందించే ఆలోచన ఉంది. అధ్వాన రోడ్లపై దృష్టి పెట్టాం.. అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. విశాఖకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. నగర అభివృద్ధిపై శనివారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారు. స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నాం" అని గంటా శ్రీనివాసరావు అన్నారు.

# దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకే జగన్ తాపత్రయం



విశాఖపట్నం: దోచుకున్న ఆస్తులు కాపాడుకునేందుకు వైకాపా అధ్యక్షుడు జగన్ తాపత్రయ పడుతున్నారని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శిం చారు. ఆ పార్టీ మునిగిపోయిన నావ అని..ఒకరిద్దరు కూడా అందులో మిగలరని చెప్పారు. విశాఖపట్నం లోని తన నివాసంలో గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. వాలంటీర్లు లేకుండా పింఛన్ల పంపిణీ సాధ్యం కాదన్న వైకాపా నేతలు ఇప్పుడు చూస్తున్నారా? అని వ్యాఖ్యానిం చా రు. "భవిష్యత్తులో అన్న క్యాంటీన్లలో భోజనం ఉచితంగా అందించే ఆలోచన ఉంది. అధ్వాన రోడ్లపై దృష్టి పెట్టాం.. అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నాం. విశాఖకు మరిన్ని ఐటీ కంపెనీలు వచ్చేలా మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారు. నగర అభివృద్ధిపై శనివారం సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తారు. స్టీల్‌ప్లాంట్ అంశంలో చిత్తశుద్ధితో ఉన్నాం" అని గంటా శ్రీనివాసరావు అన్నారు.

# మన చీనాబ్ వంతెనపై పాక్ కన్ను.. చైనా కోరిక మేరకేనట..!

శ్రీనగర్: జమ్మూకశ్మీర్ లోని చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచ ంలోనే అత్యంత ఎత్తయిన రైల్వే వంతెన పై పొరుగుదేశం పాకిస్థాన్ కన్నేసినట్లుగా ఇంటలిజెన్స్ వర్గాలు పేర్కొన్నట్లు పలు మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. జమ్మూకశ్మీర్‌లోని రైసీ, రామబాణ్ జిల్లాల మధ్య నిర్మిస్తున్న ఈ వంతెనకు సంబంధిం చిన వివరాలు సేకరిం చమని చైనా పాకిస్థాన్‌ను కోరడంతో ఆ దేశ ఇంటెలిజెన్స్ వర్గాలు ఈ బ్రిడ్జి గురిం చిన కీలకమైన విషయాలు తెలుసు కుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వివరాలు ఎందుకు తెలుసుకుంటున్నారనే విషయంపై స్పష్టత లేదు. ప్రపం చంలోనే అత్యంత ఎత్తయిన చీనాబ్ రైల్వేవంతెన నిర్మాణం దాదాపు పూర్తయిన విషయం



తెలిసిందే. దీని నిర్మాణం పూర్తిచేయడానికి ప్రభుత్వానికి 20 ఏళ్లు పట్టింది. ఇటీవల ఈ వంతెనపై తొలి రైలు ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అదిరిపోయే శుభవార్త

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంపైన దృష్టి సారించింది. ఇందులో భాగంగా దీపావళి పండుగ సందర్భంగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించే దీపం 2.0 పథకానికి శ్రీకారం చుట్టింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ విషయ ంలో తాజాగా ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభవార్త చెప్పారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ పథకాన్ని ఆగస్టు 15వ తేదీన ప్రారంభిస్తారని మొదట భావించినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పైన ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఇక ఈ క్రమంలోనే ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పైన తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే సంక్రాంతి పండుగలోపు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణ పథకాన్ని అమలు చేస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే తాము హామీ ఇచ్చినట్టుగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. పింఛన్లను పెంచి పంపిణీ చేస్తున్నామని, దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని



అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదే సమయంలో వైఎస్ జగన్ పైన తీవ్రవ్యాఖ్యలు చేసిన ఆయన తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని మాజీ ముఖ్యమంత్రి జగన్ కు చంద్రబాబు ప్రభుత్వం పై మాట్లాడే అర్హత లేదని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. అధికారంలో ఉన్న సమయ ంలో రాష్ట్రం కోసం ఏ ఒక్క పని చేయలేదన్నారు. ప్రతిపక్ష హెూదా కూడా లేని పార్టీగా మిగిలిపోయిన వైసీపీ అధినేత జగన్ మాటలను జనాలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన ఎద్దేవా చేశారు. రెండు రోజులు ఆంధ్రప్రదేశ్లో, ఐదు రోజులు బెంగుళూరు ప్యాలెస్ లో ఉండే జగన్మోహన్ రెడ్డికి ఏపీ ప్రజల గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణంగా ప్రజల మద్దతు ఉందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట మేరకు అన్ని పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

# బీఆర్ నాయుడికి టీటీడీ చైర్మన్ పదవిపై నాగబాబు రియాక్షన్ ఇదే..!

అమరావతి: ఏపీ ప్రభుత్వం తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిని ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. టీవీ 5 ఛానల్ అధినేత బీఆర్ నాయుడు ఛైర్మన్ గా 24 మంది సభ్యులతో టీటీడీ కొత్త బోర్డు ఏర్పాటు అయింది. దీనిపై త్వరలో అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో బీఆర్ నాయుడికి టీటీడీ బోర్డు ఛైర్మన్ పదవి రావడంపై గతంలో ఈ పదవిని ఆశించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన నేత కొణిదెల నాగబాబు స్పందించారు. టీటీడీ ఛైర్మన్ గా బీఆర్ నాయుడు నియామకంపై స్పందిస్తూ నాగబాబు ఇవాళ ఎక్స్ లో ట్వీట్ పెట్టారు. ఇందులో హిందు ధర్మాన్ని, శ్రీనివాసుడిని అమితంగా కొలిచే %ఖఎ%5 ఛైర్మన్ %దీ.=% నాయుడు గారికి టీటీడీ ఛైర్మన్ హెూదా రావడం శుభసూచికం అని నాగబాబు తెలిపారు. సరైన వ్యక్తికి సరైన సమయంలో సరైన గౌరవం లభించినందుకు చాల సంతోషంగా ఉందన్నారు. మునుపు ఉన్న అవకతవకలన్ని సరిచేసి తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క ప్రతిష్ఠ ని మరింత మెరుగుపరచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నాగబాబు వెల్లడించారు. అలాగే జనసేన తరపున



టీటీడీ సభ్యులుగా ఎన్నికైన బురగపు ఆనంద సాయి, అనుగోలు రంగశ్రీ, మహేందర్ రెడ్డికి, ఇతర సభ్యులకు నాగబాబు శుభాకాంక్షలు తెలిపారు. అయితే గతంలో తాను ఆశించిన టీటీడీ ఛైర్మన్ పదవి బీఆర్ నాయుడికి దక్కినా నాగబాబు మనస్ఫూర్తిగా ఆయనకు శుభాకాంక్షలు చెప్పడంపై జనసేన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కూటమి పార్టీల నేతలు కూడా దీన్ని స్వాగతిస్తున్నారు.

# ఎడిటోరియల్

## ఎట్టకేలకు కదలిక?!

నాలుగేళ్ళ జాప్యం తరువాత ఎట్టకేలకు రథం కదులుతున్నట్టుంది. దేశంలో పదేళ్ళకు ఒకసారి చేయాల్సిన జనగణన ఎలాగైతేనేం వచ్చే 2025లో ముందడుగేసే సూచనలు కనిపిస్తున్నాయి.కేంద్ర సర్కార్ అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నట్టు వినిపిస్తోంది. 2026 మార్చి నాటికి ఆ గణాంకాలు అందుబాటులోకి వస్తాయట. 2011 తర్వాత మళ్ళీ ఇన్నేళ్ళకు జరగనున్న ఈ జనగణన, అది అందించే సమాచారం విధానపరమైన నిర్ణయాలు తీసుకొనేందుకు కీలకం.అందుకే, ఇప్పటికైనా ఈ బృహత్ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాలనుకోవడం ఆహ్వానించదగిన విషయం. ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పనతో పాటు పలు రాజకీయ నిర్ణయాలకూ ఈ జనగణన భూమిక కానుంది. జనగణనతో పాటు పనిలో పనిగా కులగణన కూడా జరపాలనే డిమాండ్ ఊపందుకుంది. అలాగే, ఇకపై 2025ను ప్రాతిపదికగా తీసుకొని ప్రతి దశాబ్దం మొదట్లో జరపాల్సిన జనగణన తాలూకు కాలరేఖను 2035, ‘45... అలా మారుస్తారనే మాటా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉంది. అవసరమైతే అఖిలపక్ష భేటీ జరపాలనే వాదన వస్తున్నది అందుకే.1881 నుంచి నిర్వహిస్తున్న ఈ జనాభా లెక్కల ప్రక్రియ అసలు 2021లోనే జరగాల్సింది. అయితే, రాజ్యాంగ రీత్యా కేంద్రం పరిధిలోని ఈ ప్రక్రియను కోవిడ్-19 కారణంగా సర్కారు వాయిదా వేసింది. ఆ పైన కరోనా పోయినా ఈ బృహత్తర బాధ్యత నెరవేర్చడానికి మోదీ సర్కార్ ఎందుకో ఉత్సాహం చూపలేదు. పాత కాలపు జనాభా లెక్కలతో ప్రస్తుత ప్రజా అవసరాలను ఎలా తెలుసుకుంటారన్న విమర్శలకూ గురైంది.ఎందుకంటే, కేవలం తలల లెక్కగా కాక జనాభా హెచ్చు తగ్గుల ధోరణులతో పాటు, సామాజిక, ఆర్థిక పరిస్థితులను సైతం అర్థం చేసుకోవడానికి జనగణన కీలకసూచిక. ప్రభుత్వ ప్రాధాన్యాల నిర్ణయం, వనరుల కేటాయింపు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఉపకరించే సమగ్ర సమాచార సమాహారం. దేశంలోని సంక్లిష్టమైన సామాజిక సమస్యల పరిష్కారానికి ఓ కరదీపిక. కచ్చితమైన సమాచారం ద్వారానే విద్య, వైద్యం, గృహనిర్మాణం, ప్రాథమిక వసతుల్లో అన్ని ప్రాంతాల్లో సమానాభివృద్ధికి సర్కారు జోక్యం చేసుకొనే వీలుంటుంది.అదే సమయంలో రాజకీయ పర్యవసానాలూ అనేకం. నియోజకవర్గాల పునర్విభజనకూ, జనాభా లెక్కలకూ లింకుంది. ‘‘2026 తరువాత జరిగే తొలి జనగణన’’ ఆధారంగా చట్టసభలలో నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని 2002లోనే అప్పటి వాజ్‌పేయి సర్కార్ నిర్ణయించింది. అందువల్ల రాజకీయాల రూపురేఖలను మార్చే జనగణన చర్చోపచర్చలకు కారణమవుతోంది. బీజేపీకి ఆది నుంచి దక్షిణాది కన్నా ఉత్తరాదిలోనే బలం, బలగం ఎక్కువ.జనగణన అనంతరం జనసంఖ్య ఆధారంగా పునర్విభజన జరిగితే... కట్టుదిట్టంగా జనాభా నియంత్రణ చర్యలు చేపట్టిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయి. పార్లమెంట్ స్థానాల సంఖ్య దక్షిణాదిలో తగ్గి, ఉత్తరాదిలో పెరుగు తుంది. అది కాషాయపార్టీకి అనుకూలంగా మారుతుందనే అనుమానం ఉంది. ప్రజాస్వామ్యమంటే ప్రజాసంఖ్యకు సిసలైన రీతిలో ప్రాతినిధ్యం వహించాలన్నది నిజమే. అంత మాత్రాన కుటుంబ నియంత్రణ పాటించనందుకు గాను అధికారం ఉత్తరాది వైపు మొగ్గడమూ సమర్థనీయం కాదు.1951 నుంచి మన జనగణనలో ఎస్సీ, ఎస్టీలు మినహా మిగతా కులాల లెక్కలు వేయడం లేదు. కానీ, కులాల వారీ జనాభా ఆధారంగా మెరుగైన ప్రాతినిధ్యం, వనరుల కేటాయింపు జరగాలన్నది దీర్ఘకాలిక డిమాండ్. ఈ న్యాయమైన ప్రజాకాంక్షను కేంద్రం ఇప్పటికైనా పట్టించుకొని తీరాలి. అలాగే, లెక్కల్లో ఆడవాళ్ళ సంఖ్య తేలడంతో చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ అమలుకు మెరుగైన ప్రాతిపదిక సిద్ధమవుతుంది.వీటి వల్ల సామాజిక న్యాయం, సమ్మిళిత ఆర్థిక పురోగతి, స్త్రీ - పురుష సమానత్వ స్పృహతో విధాన నిర్ణయానికీ వీలు చిక్కుతుంది. పైగా, ఈ పర్యాయం జనాభా లెక్కలు తొలిసారిగా డిజిటల్ విధానంలో జరగనున్నందున వివరాలు, విశేషాలు మరింత నిక్కచ్చిగా, వేగంగా అందవచ్చు.సాధారణంగా ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 మధ్య ముందస్తు పరీక్షగా జనాభా లెక్కల సన్నాహక ప్రక్రియ జరుపుతారు. మరుసటేడు ఫిబ్రవరిలో అసలు లెక్కలు జరుపుతారు. 2021 జనాభా లెక్కల కోసం 2019లోనే ఆ ప్రీ-టెస్ట్ జరిపినా, జాప్యమైనందున మళ్ళీ ప్రీ-టెస్ట్ జరపవచ్చు. అధికారిక ప్రకటనతోనే ఈ సందేహాలకు సమాధానాలు దొరుకుతాయి.అత్యవసరం, అనివార్యమైనప్పటికీ, జనగణన అంశంలో దేశంలో చేపట్టాల్సిన చర్యలూ కొన్ని ఉన్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో ఒకరికి మోదం, వేరొకరికి ఖేదం కలగరాదంటే... అమెరికా ఫక్కీలో మన వద్దా వివిధ రాష్ట్రాల మధ్య విద్య, ఉపాధి నిమిత్తం అంతర్గత వలసలను ప్రోత్సహించడం జనసంఖ్య సమతుల్య పంపిణీకి ఒక మార్గమని నిపుణుల మాట.అదే సమయంలో స్థానిక భాష, సంస్కృతుల్లో వలసదారులు కలగలసిపోయేలా ఇంగ్లీషు, హిందీ, స్థానిక భాష - అనే త్రిభాషా సూత్రాన్ని దేశవ్యాప్తంగా అనుసరించాలని మరో సూచన. హిందీ మాట్లాడే ఉత్తరాది రాష్ట్రాల వారు సైతం కచ్చితంగా మరో భారతీయ భాష నేర్చుకోవాలనే నియమం ద్వారా భాష, ప్రాంతాలకు అతీతంగా అందరినీ దగ్గర చేయవచ్చు.వెరసి, సమతుల్య జనాభా పంపిణీ, సాంస్కృతిక స్నేహవారధి సాయంతో ఆర్థికంగా, సామాజికంగా సంతులిత ప్రాంతీయాభివృద్ధికి బాటలు వేయవచ్చు. ఈసారికి 2025లో చేసినా, ఇకపై మునుపటిలానే ప్రతి దశాబ్ది ఆరంభంలోనే ఈ ప్రక్రియ చేపట్టడం మేలు. ఏమైనా ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రాంతీయ ప్రయోజనాల్లో సమతూకం పాటించాలి. పరస్పర విశ్వాసంతో పాటు పూర్తి చిత్తశుద్ధి అందుకు అవసరం.

# పేద మహిళ ల జీవితాల్లో వెలుగులు నింపే దీపం పథకం: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం,రాయచోటి నవంబర్ 1: దీపావళి కానుకగా... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపం-2 పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం పేద మహిళల జీవితాలలో నిజమైన వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. శుక్రవారం రాయచోటి బంగ్లా సమీపంలోని జూనియర్ కళాశాల మైదానంలో... పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో దీపం 2 పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా దీపం2 పథకాన్ని ప్రారంభించడం సంతోషించదగిన విషయం. 1999-2000 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు పేద మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం దీపం 2 పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారు. జిల్లాలో 3,74,252 మందికి ఏడాదికి రూ.32 కోట్ల మేర ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుంది. నాలుగు మాసాలకు ఒకటి చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు పేద మహిళలకు ఉచితంగా అందుతాయి. దీనిపై అందరూ అవగాహన కలిగించుకోవాలి. ఎక్కడ దరఖాస్తు చేయవలసిన పనిలేదు. ఆధార్ కార్డు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇప్పటికే గ్యాస్ కనెక్షన్ కు మీ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్ గా ప్రభుత్వం ద్వారా అర్హులైన వారందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్ లబ్ధి చేకూరుతుంది. మీరు గ్యాస్ బుక్ చేసుకుని డెలివరీ సమయంలో సిలిండర్ ధరను చెల్లిస్తే... ఆ సొమ్మును 48 గంటల్లోగా తిరిగి వారి బ్యాంకు ఖాతాకు ప్రభుత్వం జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. సంవత్సరానికి మూడు సిలిండర్లకు పెట్టే ఖర్చు ప్రభుత్వం తిరిగి చెల్లించడం



వల్ల ప్రతి పేద ఇంటికి ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం చక్కటి ఆలోచనతో సూపర్ సిక్స్ లో భాగంగా ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాన్ని అర్హులైన వారందరూ చక్కగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గ్రామ వార్డు సచివాలయంలో నమోదు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఒకటవ తేదీననే వందశాతం పింఛన్ల పంపిణీముఖ్యమంత్రి గారి దృఢ సంకల్పంతో దీపం2 పథకంతో పాటు నేడు సామాజిక పింఛన్ల రూపంలో మరొక సంక్షేమ లబ్ది కూడా ప్రత్యక్షంగా ప్రజలకు ఇంటివద్దనే అందుతోంది. జిల్లాలో ప్రతి నెల రూ 90 కోట్ల మీద సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు వారి ఇంటి వద్దనే అందజేస్తున్నాం. అంతేగాక రాష్ట్రంలో ఏ రోడ్డుపై కూడా గుంతలు లేకుండా పనులు చేపట్టడాన్ని నవంబరు 2న శనివారం ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో లాంఛనంగా ప్రారంభిస్తున్నారు. సదరు కార్యక్రమాన్ని మన జిల్లాలో శనివారం రోజు సంబేపల్లి లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పేద మహిళలకు ఇదొక మహోత్సవంకార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మహిళామూర్తులకు ఇదొక మహోత్సవం. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర తీవ్ర ఆర్థిక పరిస్థితిని కూడా లెక్కపెట్టకుండా... మహిళల పట్ల ఉన్న ఎనలేని అభిమానంతో సూపర్ సిక్స్ అమలులో భాగంగా దీపం టు పథకం ద్వారా సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తున్నారు. ఎంతోమంది మహిళల కళ్ళల్లో ఆ వెలుగు స్పష్టంగా కనబడుతోంది. మహిళా మూర్తులందరూ చంద్రబాబు పట్ల ఎనలేని ప్రేమాభిమానాలు చూపుతున్నారని, ఈ పథకాన్ని అర్హులైన మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. దీపం 2 కానుక జీవితాలలో వెలుగునిచ్చింది కార్యక్రమంలో రాయచోటి ఏజి గార్డెన్స్ ప్రాంతానికి చెందిన బద్రి సంఘ సభ్యురాలు పద్మజ మాట్లాడుతూ.... చీకటి నుంచి వెలుగు నిచ్చేది దీపావళి. దీపం 2 పథకం ద్వారా దీపావళి కానుకగా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం అందజేయడం చేయడం ఎంతో సంతోషం. గ్యాస్ ధరలు పెరిగి ఇబ్బందులు పడుతున్న పేద మహిళలకు ఈ పథకం ఎంతో ఉపశమనం. ఇచ్చిన మాటను అమలు చేస్తూ... మహిళలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. నిజమైన కాంతులు నింపిన దీపావళిరాయచోటి పట్టణ బోస్ నగర్ కు చెందిన శ్రీ శ్రీనివాస గ్రూప్ సభ్యురాలు షేహతాజ్ మాట్లాడుతూ....లి కట్టెల పొయ్యిలు, పర్యావరణ కాలుష్యం, పొగతో ఎంతో మంది మహిళలు అనారోగ్యానికి గురి అయ్యారు. అయితే అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు గారి హయంలో దీపం-1 పథకం ద్వారా మాకు ఉచిత గ్యాస్ వచ్చింది. మహిళల ఆరోగ్యమే మహాభాగ్యమని తలచిన మన ముఖ్యమంత్రి... చెప్పిన మాటను అమలు చేస్తూ... దీపం 2 పథకం ద్వారా మూడు ఉచిత సిలిండర్ల పథకాన్ని ప్రారంభించడం మహిళల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ఆదరణ తెలుస్తోంది. ఆధార్ రేషన్ కార్డు ఉంటే చాలు నా అకౌంట్ లో డబ్బులు పడతాయి. గత ప్రభుత్వ హయాంలో 1000 రూపాయలకు సిలిండర్ వచ్చేది. ఇప్పుడు 850 రూపాయలకు వస్తోంది. ఇప్పుడు కట్టెల పొయ్యి కాకుండా ఉచిత గ్యాస్ కనెక్షన్, ఉచిత సిలిండర్ వచ్చింది. నా ఆరోగ్యం గురించి బాధ లేదు. ప్రతి మహిళ కళ్ళల్లో నిజమైన వెలుగునిచ్చిన దీపావళి. ముఖ్యమంత్రి పదికాలాలు చల్లగా ఉండాలి.అనంతరం దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లను కలెక్టర్, జేసి, టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా మహిళా లబ్ధిదారులకు అందజేశారు. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ఆర్డిఓ ఏ శ్రీనివాస్, ఐఓసీ సేల్స్ అధికారి జి ప్రవీణ్ కుమార్, డీఎస్ఓ రఘురాం, టిడిపి నాయకులు రాహుల్ రెడ్డి, అధికారులు, మహిళా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి

రాయల్ జర్నలిజం,,బాపట్ల, నవంబర్ 01 :పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను కొనియాడారు. అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐ లను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.హౌఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ప్రత్యేకముగా శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినం దనీయమన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిం చారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు, ఎటువంటి సమస్య వచ్చిన నేరుగా కలవవచ్చునని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో పదవీవిరమణ పొందిన ఇద్దరు ఎస్.ఐ లకు పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ దీపావళి పండుగ వారి జీవితాలలో మరిన్ని కొత్త వెలుగులను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు**

1.బాపట్ల హెడ్ క్వార్టర్ నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న



హౌబి.వెంకటేశ్వర్లు అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందినారు.1990 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సుమారు 34 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించినారు. వీరి సర్వీస్‌లో 35 రివార్డులు ఒక అవార్డు ఉన్నది. ఉమ్మడి ప్రకా శం జిల్లాలో అనేక పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు.

2. బాపట్ల హెడ్ క్వార్టర్ లో ఏస్.బి విభాగం నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బి.మాణిక్యరావు అక్టోబర్ 31న గురువారం పదవీ విరమణ పొందినారు. 1983 లో సివిల్ కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలోకి ప్రవేశించారు. సుమారు 41 సంవత్సరాల పాటు పోలీస్ శాఖకు విశేష సేవలం దించినారు. వీరి సర్వీస్ లో 30 రివార్డులు 2 అవార్డు పొందినారు. ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు జిల్లాలోని అనేక పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ డి.శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వంగిమళ్ల గ్రామ పంచాయితీలో అవినీతి పై విచారణ చేపట్టాలి

రాయల్ జర్నలిజం,వీరబల్లి, నవంబర్ 1: అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం లోని వంగిమళ్ల గ్రామ పంచాయితీకి సంబంధించిన నిధులలో గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని శుక్రవారం ఆ గ్రామ టీడీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి, మల్లిఖార్జున లు ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయంలో గ్రామ పరిధిలో అభివృద్ధి పేరుతో పనులను చేయకుండానే పనులు చేసినట్లు అధికారుల సహకారంతో బిల్లులు చేసుకొని స్వాహా చేశారని వారు ఆరోపించారు. జలజీవన్, మట్టి రోడ్లు, పారిశుధ్య పనులు, కార్యాలయ నిర్వహణ ఖర్చులు లాంటి రకరకాల పనులు పేర్లతో బిల్లులు చేసుకొని ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసి స్వాహా చేశారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమాలు జరిగిన పనుల పట్ల సమగ్ర విచారణ చేపడితే నిజానిజాలు బయటపడతాయని అన్నారు. ఈ అక్రమాలను నుంచి బయటపడేందుకు తగిన జాగ్రత్తలు కూడా వారు తీసుకుంటున్నట్లు తెలిసిందన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది...

## వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయల్ జర్నలిజం,రాయచోటి,నవంబర్ 01: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కొరకు మద్రాస్ లో శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరుల య్యారన్నారు. ఆయన ఆత్మార్పణ తర్వాత ఆంధ్ర ప్రాంత జిల్లాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు.1953 అక్టోబర్ 1 న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా నవంబర్ 1, 1956 న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. అలా భాష ప్రాతిపదికన ఏర్పడ్డ తొలి రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అన్నారు. జూన్ 2, 2014 న ఆంధ్రప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించినప్పటికీ నవంబర్ ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని జరుపుకునే సంస్కృతిని మనంకొనసాగిస్తున్నామన్నారు.సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయం మన రాష్ట్రమన్నారు. ప్రపంచంలోనే మన తెలుగు బాషకు ప్రత్యేక విలువ, గుర్తింపు, గౌరవం ఉందన్నారు. తెలుగు బాష ను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా ఇటాలియన్ యాత్రుకుడు అభివర్ణించారని, దేశభాషలందు తెలుగు లెస్స అని అలనాటి చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలుఅన్నారన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి పై 32 వేలకు పైగా కీర్తనలు రచించిన అన్నమాచార్యులు ఈ తెలుగు నేలపైనే, అది కూడా మన జిల్లాలోని తాళ్లపాక లోనే జన్మించారన్నారు. అదేవిధంగా భారత జెండాను రూపొందించిన పింగళి వెంకయ్య తెలుగు వ్యక్తే అని అన్నారు.గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహనీయుల స్ఫూర్తితో గ్రామ స్వరాజ్య సాధన దిశగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకురావడంజరిగిందన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించేందుకు 13 జిల్లాలను 26 జిల్లాలుగా చేర్చిన ఘనత అప్పటి సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకునిప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కూటమి ప్రభుత్వం విస్మరించడం బాధాకరం.ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను కూటమి ప్రభుత్వం విస్మరించడం బాధాకరమని శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ఈ ప్రభుత్వం అవమాన పరిచిందన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీ : ఒకరి పరిస్థితి విషమం



రాయల్ జర్నలిజం,రాయచోటి,సెప్టెంబర్ 02: అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం లోని ఈ తోట వారి పల్లె పేరాల గుట్ట వద్ద అదుపుతప్పి రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన కదిరి రామకృష్ణ (48), కి తీవ్ర గాయాలు కాగా మరొక వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలివీడు ఎస్ఐ %ూ%. రామకృష్ణ గాయపడిన వారిని 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు...

# ఏపీలో మద్యం షాపుల ఆఫర్లు.. లిక్కర్ కొంటే ఇవి ఫ్రీ.. ఎగబడుతున్న మందుబాబులు!

ఆంధ్రప్రదేశ్‌లో వైన్ షాపులను దక్కించుకోవడానికి మద్యం వ్యాపారులు లక్షల్లో వెచ్చించారు. కొన్ని చోట్ల ఎంతో కష్టపడి షాపులను ఏర్పాటు చేసుకున్నారు.కానీ.. ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగడం లేదు. దీంతో ఆఫర్లు ప్రకటిస్తూ.. మందుబాబులను ఆకర్షిస్తున్నారు. ఇలాగైన మద్యం అమ్మకాలు పెంచుకోవాలని చూస్తున్నారు. ఆఫర్లు ప్రకటించాక అమ్మకాలు కాస్త పెరిగినట్టు తెలుస్తోంది.అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిస్తున్నాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారని తెలుస్తోంది. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.

# దారికొచ్చిన డొనాల్డ్ ట్రంప్- హిందవుల ఓట్లపై గురి



న్యూఢిల్లీ : అమెరికాలో అధ్యక్ష ఎన్నికల వేడిగా పతాక స్థాయికి చేరింది. ఎన్నికల ప్రచార ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లతో అక్కడి రాష్ట్రాలు హోరెత్తిపోతున్నాయి.అధికారాన్ని నిలబెట్టుకోవడానికి డెమోక్రాట్లు, గెలిచి తీరాలనే పట్టుదలతో రిపబ్లికన్లు పోరాడుతున్నారు.ఈ ఎన్నికల్లో డెమోక్రాట్ల తరపున ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బరిలో దిగిన విషయం తెలిసిందే. ట్రంప్ వరుసగా మూడోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోన్నారు. 2016 నాటి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ఆయన ఆ తరువాతి ఎన్నికల్లో ఓడిపోయారు. మూడోసారి బరిలో నిలిచారు.ఈ నెల 5వ తేదీన అక్కడ పోలింగ్ జరుగనుంది. దాదాపుగా 35 కోట్ల మంది అమెరికన్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. నార్త్ కరోలినా, ఆస్టిన్, టెక్సాస్, పెన్సిల్వేనియా వంటి రాష్ట్రాల్లో ట్రంప్, ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ ఇప్పటికే ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు. ముమ్మర ప్రచారాన్ని సాగిస్తోన్నారు.నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, ఉద్యోగ అవకాశాలు తగ్గుముఖం పట్టడం, అక్రమ వలసదారులు.. వంటి అంశాల ఈ ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపున్నాయి. అలాగే అబార్షన్ కూడా. 24 వారాల తరువాత అబార్షన్ చేయడాన్ని భ్రూణహత్యతో సమానంగా పరిగణిస్తారు రిపబ్లికన్ పార్టీ. దీన్ని వ్యతిరేకించే మహిళలు డెమోక్రాట్లకు మద్దతు ఇస్తోన్నారు.ఈ పరిణామాల మధ్య కమల హ్యారిస్, డొనాల్డ్ ట్రంప్ హిందూ ఓటర్లపై గురిపెట్టారు. భారతీయులకు దీపావళి పండగ శుభాకాంక్షలను తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకీ విషెస్ తెలిపారు. చెడుపై మంచి సాధించే విజయానికి ప్రతీకగా జరుపుకొనే దీపాల పండగ అని అభివర్ణించారు.ఈ క్రమంలో ట్రంప్ మరో అడుగు ముందుకేశారు. తమ దేశంలో నివసించే హిందువుల హక్కులను పరిరక్షిస్తానని హామీ ఇచ్చారు. రాడికల్ భావజాలం ఉన్న వాళ్లు, హిందూయిజాన్ని వ్యతిరేకించడమే తమ అజెండా పెట్టుకున్న వాళ్ల నుంచి అమెరికన్లలో హిందువులను కాపాడతానని అన్నారు.2016 నుంచి 2019 వరకు తన పాలనలో భారత్‌తో సన్నిహిత సంబంధాలను కొనసాగించానని, ప్రధాని మోదీ తనకు నమ్మకస్తుడైన మిత్రుడని కితాబిచ్చారు. మరోసారి భారత్- అమెరికా పరస్పర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు.బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలిన తరువాత చోటు చేసుకున్న పరిణామాలపైనా డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులు, హింసాత్మక పరిస్థితుల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. హిందువులు, క్రైస్తవులు, ఇతర మైనారిటీలపై దాడిని అనాగరిక చర్యగా పేర్కొన్నారు.ఇలాంటి దాడులు తన హయాంలో ఎప్పుడూ జరగలేదని ట్రంప్ గుర్తు చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ప్రభుత్వం అటు అమెరికాలో మాత్రమే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా హిందువులు దోపిడీలకు గురి అవుతున్నారని ఆరోపించారు.

# ప్రధాని మోదీకి బిగ్ లాస్..!



న్యూఢిల్లీ : ప్రముఖ ఆర్థికవేత్త బిబేక్ దేబ్రాయ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 69 సంవత్సరాలు. ఈ ఉదయం 7 గంటల సమయంలో దేశ రాజధానిలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు.ఈ విషయాన్ని ఎయిమ్స్ డాక్టర్లు అధికారికంగా ప్రకటించారు.బిబేక్ దేబ్రాయ్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. తీరని లోటుగా పేర్కొన్నారు. సాటి లేని మేటి ఆర్థికవేత్తగా, చరిత్ర కారుడిగా, ఆధ్యాత్మికవేత్తగా అభివర్ణించారు.బిబేక్ దేబ్రాయ్.. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక వ్యవహారాల సలహా మండలి ఛైర్మన్ వ్యవహరిస్తోన్నారు. మొత్తం 15 మంది సభ్యులు గల కౌన్సిల్ ఇది. డాక్టర్ షమికా దేవి, డాక్టర్ సజ్జద్ జెడ్ షెనాయ్, డాక్టర్ అశీమా గోయెల్, ప్రొఫెసర్ టీటీ రామ్మోహన్, నీలకంఠ మిశ్ర, డాక్టర్ పూర్ణిమా గుప్తా వంటి హేమాహే మీలు ఉన్నారీ టీమ్‌లో.దీనికి బిబేక్ దేబ్రాయ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తోన్నారు. ఆర్థిక విధానాలు, దీనికి సంబంధించిన వ్యవహారాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోండటం, ఇందులో చేయాల్సిన మార్పుల గురించి ప్రధాని మోదీకి నేరుగా రిపోర్ట్ చేస్తుంటుంది ఈ మండలి. దేశ వృద్ధిరేటుపై ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తుంటుంది.స్థూల జాతీయోత్పత్తి మెరుగుపడటానికి అనుసరించాల్సిన అంశాలపై తరచూ అధ్యయనం చేస్తుంటుంది. జీడీపీ మరింత మెరుగుపడేలా సూచనలు చేయడం ఈ మండలి ముఖ్య కార్యకలాపాలు. గతంలో పలు నివేదికలను ప్రధాని మోదీకి అందించింది. వాటి ఆధారంగా ఆర్థిక విధానాల్లో మార్పులుచేర్పులు చేసింది కేంద్రం.బిబేక్ దేబ్రాయ్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. పేగు సంబంధింత ఇబ్బందులకు గురయ్యారు. దీనితో ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటోన్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఈ ఉదయం 7 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయన మరణం పట్ల మోదీ సంతాపం తెలిపారు.బిబేక్‌తో సుదీర్ఘ అనుబంధం ఉందని, ఆర్థిక వేత్తగా దేశ గమనాన్ని మార్చివేశారని అన్నారు. ఆయనతో కలిసి పని చేయడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తన మేథో సంపత్తితో అనేక రంగాలను పునరుజ్జీవింపజేశారని పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు.

# దీపావళి బాంబు పేల్చిన కేంద్రం: గ్యాస్ సిలిండర్ల రేట్లు భారీగా పెంపు

అమరావతి : దేశం మొత్తం దీపావళి పండగ కోలాహలం నెలకొంది. ప్రజలు ఈ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొంటోన్నారు. అన్ని రాష్ట్రాలు పండగ శోభను సంతరించుకున్నాయి.కార్తీకమాసారంభం నేపథ్యంలో ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి.ఈ పరిస్థితుల మధ్య వంటగ్యాస్ వినియోగదారులపై పెనుభారం పడింది. వాణిజ్య అవసరాల కోసం వినియోగించే 19 కేజీల సిలిండర్ ధరలు భారీగా పెరిగాయి. ఒక్కో సిలిండర్‌పై అదనంగా 62 రూపాయలను చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెంచిన ధరలు ఈ తెల్లవారు జాము నుంచే అమలులోకి వచ్చాయి.ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేసే చమురు కంపెనీలు ఓ ప్రకటన విడుదల చేశాయి. తాజా పెంపుతో దేశ రాజధానిలో ఒక్కో వాణిజ్య సిలిండర్ రేటు 1,802 రూపాయలకు పెరిగింది. నిన్నటి వరకు ఈ ధర 1,740 రూపాయలుగా ఉండేది. కోల్‌కతలో రూ.1,850.50 పైసల నుంచి 1.911.50 పైసలకు పెరిగింది.ముంబైలో రూ.1,692.50 పైసల నుంచి 1,754.50 పైసలకు పెరిగింది. చెన్నైలో 1,903 నుంచి 1,964.50 పైసలకు చేరింది ఒక్కో కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్ ధర. నాలుగు నెలల వ్యవధిలో కమర్షియల్ వంటగ్యాస్ సిలిండర్ల ధరలు పెరగడం వరుసగా ఇది నాలుగోసారి.ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కూడా వాటి రేట్లను పెంచాయి చమురు కంపెనీలు. ఆగస్టులో ఒక్కో సిలిండర్ మీద రూ.8.50 పైసలు, సెప్టెంబర్ 1వ తేదీన 39 రూపాయలు, అక్టోబర్‌లో 48.50 పైసల మేర భారాన్ని వినియోగదారుల మీద మోపాయి. ఇప్పుడు మళ్లీ 62 రూపాయలు చొప్పున పెంచాయి.గృహావసరాల కోసం వినియోగించే వంటగ్యాస్ కనెక్షన్ల ధరలో ఎలాంటి మార్పు లేదు. వాటి రేట్లు యధాతథంగా కొనసాగుతున్నాయి. ఒక్కో సిలిండర్ ధర 803 రూపాయలు. ఇదివరకు కేంద్ర ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు పంపిణీ చేసే గృహావసర వంటగ్యాస్ కనెక్షన్ల ధరలో సబ్సిడీని ప్రకటించిన విషయం తెలిసిందే. ఒక్కో గ్యాస్ కనెక్షన్‌పై 200 రూపాయల సబ్సిడీని ఇచ్చింది.



# బంగ్లాదేశ్‌లో మరోసారి హింస.. ఈసారి టార్గెట్ ఎవరంటే?

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచి పారిపోయిన తర్వాత కూడా మహ్మద్ యూనస్ నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా బంగ్లాదేశ్‌లో శాంతి నెలకొనలేదు.దేశంలో అడపాదడపా హింస చెలరేగుతోంది. షేక్ హసీనాకు మద్దతు ఇస్తున్న జాతీయ పార్టీ ప్రధాన కార్యాలయానికి గురువారం రాత్రి దాడి చేసిన వ్యక్తులు నిప్పు పెట్టారు. అయితే ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు.ఢాకాలోని బిజోయ్ నగర్ ప్రాంతంలోని జాతీయ పార్టీ (ఎర్షాద్) పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడికి పాల్పడ్డారని బంగ్లాదేశ్ స్థానిక టీవీ ఛానెల్‌లు, ఇతర మీడియా సంస్థలు నివేదించాయి. అక్కడున్న పార్టీ సభ్యులతో చాలాసేపు వాగ్వాదం జరిగి చివరకు కార్యాలయానికి నిప్పుపెట్టారు. ప్రస్తుతం ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం అందలేదు.

# రాజకీయాలు బాగోలేవ్వ, వైదొలగాలనుకున్నా,, కానీ: కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ : రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత రాజకీయాలు ఏమాత్రం బాగాలేవన్నారు. ఒక దశలో తాను రాజకీయాల నుంచి వైదొలగాలనుకున్నట్లు చెప్పుకొచ్చారు.ఎక్స్ వేదికగా ఆస్క్ కేటీఆర్ పేరుతో నెటిజన్లతో ఆయన ముచ్చటించారు. వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారని, రోజూ తమకు మార్గనిర్దేశం చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. 2025 తర్వాత కేసీఆర్ ప్రజల్లోకి విస్తృతంగా వస్తారని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలు కోసం ఆయన సమయం ఇస్తున్నారని చెప్పారు. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ప్రభుత్వానికి కేసీఆర్ సమయం ఇస్తున్నారని కేటీఆర్ తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న తర్వాత వచ్చే అసమ్మతి కారణంగానే ఓడిపోయామని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ప్రజల్లో తప్పుడు ఆశలు రేకెత్తించాయన్నారు. వాస్తవానికి ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచి అంటూ ఏమీ లేదన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు వదిలిపెట్టమని హెచ్చరించారు.ప్రజలకు ప్రభుత్వం జవాబుదారీగా ఉండేలా చేస్తామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అంతేగాక, ప్రస్తుత రాజకీయాల్లో కుటుంబ సభ్యులను కూడా వదలడం లేదన్నారు. రాజకీయాల్లోకి వారిని ఎందుకు లాగుతున్నారో ఇప్పటికీ తనకు అర్థం కావడం లేదన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటివేమీ చేయలేదని చెప్పుకొచ్చారు.తన 18 ఏళ్ల ప్రజా జీవితంలో తన కుటుంబసభ్యులు, పిల్లలు ఎంతో ఇబ్బంది పడ్డారని కేటీఆర్ తెలిపారు. ఒక దశలో తాను రాజకీయాల నుంచి వైదొలగాలని అనుకున్నానని.. కానీ, ప్రజల కోసం నిలబడి పోరాడాలని నిర్ణయించుకున్నట్లు కేటీఆర్ తెలిపారు. నెటిజన్లు అడిగిన ఇతర అంశాలపైనా కేటీఆర్ సమాధానమిచ్చారు. సుమారు గంటన్నరపాటు నెటిజన్ల ప్రశ్నలకు కేటీఆర్ జవాబిచ్చారు.

# వైఎస్ జగన్ కు షర్మిల కొట్టిన అసలు దెబ్బ ఇదే..! ఆస్తులను మించిన కష్టం..!



అమరావతి : ఏపీలో 2019 ఎన్నికల్లో వైసీపీ ఘన విజయం తర్వాత చెల్లెలు వైఎస్ షర్మిల విషయంలో వైఎస్ జగన్ అనుసరించిన వైఖరి ఇప్పుడు ఆయనకు శాపంగా మారుతోంది. ముఖ్యంగా ఆస్తి పంపకాల విషయంలో ఇన్నాళ్లూ సైలెంట్ గా ఉన్న షర్మిల..తాజాగా జగన్ ఎన్సీఎల్టీలో వేసిన పిటిషన్ తో భగ్గుమన్నారు. ఆ తర్వాత షర్మిల వేస్తున్న అడుగులు.. ఆమెకు మద్దతుగా తల్లి విజయమ్మ రాసిన లేఖ ఘన చరిత్ర కలిగిన వైఎస్ కుటుంబాన్ని కుదిపేస్తున్నాయి. అంతకు మించి జగన్ కు నష్టం చేస్తున్నాయి.వైఎస్ అంటేనే విశ్వసనీయత. అదే విశ్వసనీయతను పదింతలు పెంచుకునేలా జగన్ గతంలో వేసిన అడుగులు ఆయన్ను ఏపీ చరిత్రలో కనీవినీ ఎరుగని మెజార్టీ, అధికారాన్ని కట్టబెట్టాయి. అయితే ఆ తర్వాత ఆయన వేసిన అడుగులు అదే విశ్వసనీయతను ప్రశ్నార్ధకంగా మార్చేశాయి. అదే చివరికి సొంత చెల్లెలు షర్మిలను రాజకీయ పార్టీ పెట్టే దిశగా ప్రోత్సహించడంతో పాటు ఏపీలో కాంగ్రెస్ పార్టీకి నేతృత్వం వహించే దిశగా అడుగులు వేయించింది. ఇప్పుడు జగన్ చేసిన మరో తప్పిదం షర్మిల, విజయమ్మను ఏకం చేయడమే కాకుండా వారిద్దరినీ ఆయనకు ఆగర్భ శత్రువుల్లా మారుస్తున్నాయి.పైకి కనిపిస్తోంది జగన్-షర్మిల మధ్య ఆస్తుల పోరాటమే. కానీ దీని మాటున జగన్ కు జరుగుతున్న నష్టం అంచనాలకు అందడం లేదు. ఎందుకంటే ఇంట్లో గొడవలు అయితే కేవలం ఇంట్లో చర్చించుకుంటేనో, రాజీ పడితేనో సర్దుకుంటాయి. కానీ అవి ఓసారి రచ్చకెక్కితే మాత్రం జనంలో ప్రతిష్టను పలుచన చేస్తాయి. అదీ ఎంతో చరిత్ర ఉన్న వైఎస్ కుటుంబం రచ్చకెక్కడం వల్ల రాజకీయాల పరంగా, ఆస్తుల పరంగా, పరపతి పరంగా నామమాత్రంగా ఉన్న షర్మిల కంటే వైఎస్ జగన్ కు తీవ్ర నష్టంగా మారబోతున్నాయి.రేపోమాపో చెల్లెలు షర్మిలతో ఆస్తుల వివాదాన్ని జగన్ రాజీ చేసుకోవచ్చు. కానీ గత ఎన్నికల్లో, ఆ తర్వాత షర్మిల ఆయనకు చేసిన నష్టం రాజకీయంగా, మానసికంగా ఎప్పటికీ తీరేది కాదు. ముఖ్యంగా ఏపీ ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయంగా అడుగులు ఎటు వేయాలో తెలియక మల్లగుల్లాలు పడుతున్న జగన్ కు ఇప్పుడు చెల్లెలు రూపంలో ఎదురైన చికాకు మరింత నష్టం చేస్తోంది. అదీ మహిళల విషయంలో జగన్ వైఖరి జనంలో రోజూ చర్చనీయాంశం అవుతోంది. దీంతో భవిష్యత్తులో దీన్ని కవర్ చేసుకోవడం జగన్ కు కష్టం కావచ్చనే అంచనాలున్నాయి. మరోవైపు ఇండియా కూటమి దిశగా అడుగులు వేసేందుకు సిద్ధమైన జగన్ కు ఇప్పుడు షర్మిల వేస్తున్న బ్రేకులు భవిష్యత్తులో ఆమెతో ఆస్తుల విషయంలోనే కాదు పొత్తు, సీట్ల విషయంలోనూ రాజీ కోసం బేరసారాలు ఆడుకోవాల్సిన పరిస్థితిని తీసుకు రాబోతోంది. షర్మిలను కాదని జగన్ ను అక్కున చేర్చుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కూడా సిద్ధంగా లేదు. అందుకే కూటమి సర్కార్ దాడులపై ఢిల్లీలో ధర్నా చేసిన జగన్ కు ఇండియా కూటమి పక్షాలు సంఘీభావం ప్రకటించినా కాంగ్రెస్ దూరంగా ఉండిపోయింది. ఈ విషయాన్ని ఆ తర్వాత జగన్ స్వయంగా ప్రస్తావించాల్సిన పరిస్థితి వచ్చింది. కాబట్టి సాధ్యమైనంత త్వరగా ఆస్తుల పోరును ముగిస్తే తప్ప రాజకీయంగా జగన్ కుదురుకోవడం కష్టంగా మారనుంది.

# డేంజర్‌లో హైదరాబాద్..ప్రజలు తస్మాత్ జాగ్రత్త..!



హైదరాబాద్ :దేశ రాజధాని ఢిల్లీ వాయు కాలుష్యంతో అల్లాడిపోతోంది. ఇక దీపావళి సందర్భంగా అక్కడ పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వాయు కాలుష్యం లేదా గాలిలో నాణ్యత మరింత ప్రమాదకర స్థాయిని తాకింది.ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతాలను దట్టమైన పొగ కప్పేయడంతో అక్కడి ప్రజలు శ్వాస తీసుకునేందుకు సైతం ఇబ్బంది పడుతున్నారు. తాజాగా ఇలాంటి పరిస్థితే హైదరాబాద్ నగరానికి పాకింది. గత వారం వరకు హైదరాబాదు నగరంలోని గాలి నాణ్యత అంత ప్రమాదకర స్థాయిలో లేనప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితిని చూస్తే చాలా ఆందోళనకరంగా కనిపిస్తోంది.హైదరాబాదు నగరంలో ప్రస్తుతం గాలి నాణ్యత క్రమంగా క్షీణిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. నగరంలో గాలి కాలుష్యం తీవ్ర స్థాయిని చేరినట్లు తెలుస్తోంది.గత రాత్రి అంటే అక్టోబర్ 31వ తేదీ రాత్రి హైదరాబాదులో కాలుష్యం స్థాయి ఒక్కసారిగా ఎగబాకింది.దీంతో అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. హైదరాబాదులో గాలిలో నాణ్యత క్షీణించడానికి పలు కారణాలు కనిపిస్తున్నాయి. నగరం విపరీతంగా పెరిగిపోతుండటం,పెద్ద సంఖ్యలో వాహనాలు, ఇంకా పెరుగుతున్న వాహనాలు, నగర శివార్లలో పెరుగుతున్న పరిశ్రమల వల్ల కాలుష్యం కూడా తీవ్ర స్థాయిలో పెరుగుతోంది. ఇక అక్టోబర్ 31వ తేదీ రాత్రి దీపావళి సందర్భంగా పటాసులు కాల్చడం,దాని నుంచి వెలువడిన పొగతో వాతావరణం కలుషితమైంది. దీంతో గాలిలోని నాణ్యత స్థాయి ఒక్కసారిగా పడిపోయింది.గత నెలలో హైదరాబాదులో గాలి నాణ్యత గణాంకాలు పరిశీలిస్తే స్థిరంగా లేదు. అక్టోబర్ 17వ తేదీన ఏక్యూఐ సూచిక 30గా ఉండగా ఇది మంచి నాణ్యతగా తేల్చడం జరిగింది.అయితే నవంబర్ 1వ తేదీ శుక్రవారం ఉదయం మాత్రం ఇదే ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 171గా నమోదైంది. ఇది తీవ్రస్థాయిని సూచిస్తోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో గాలిలో నాణ్యత తీవ్రస్థాయిని తాకింది. మలక్‌పేట్‌లో AQI 335గా నమోదైంది. మరోవైపు షిర్డీసాయి నగర్ ప్రాంతంలో ఈ సూచిక 101గా ఉంది.ఇది మలక్‌పేట్‌తో పోలిస్తే.. కొంతలో కొంత మేలుగానే కనిపిస్తున్నప్పటికీ.. ఇది కూడా ప్రమాదకర స్థాయి కేటగిరీలోనే ఉంది.గాలిలో నాణ్యత మరింత క్షీణించడం వాతావరణంపై ప్రభావం చూపి అది నేరుగా ప్రజల ఆరోగ్యంపై పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సామాన్యంగా ఒక వ్యక్తి రోజుకు 14000 లీటర్ల గాలిని పీల్చుకుంటారని, అయితే గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉన్నందున అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు.

# పారిశ్రామిక వేత్త మోహన్ గుప్తా జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బడేటి చంటి, పుర ప్రముఖులు



ఏలూరు,నవంబర్ 01: ప్రముఖ పారిశ్రామిక వేత్త కళాతపస్వి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పారిశ్రామిక దిగ్గజం, మరో రతన్ టాటా లాంటి మదుపల్లి మోహన్ గుప్తా 80వ జన్మదిన వేడుకలు ఏలూరు కోట దిబ్బ నెరేళ్ల రాజా కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగాయి.ఎమ్మెల్యే బడేటి చంటి మోహన్ గుప్తాను స్వయంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బడేటి గుప్తా సేవలు వేల కట్టలేనివని అన్నారు. ఏలూరు ప్రభుత్వాసు పత్రిలో రోగుల విశ్రాంతి భవన నిర్మాణానికి 25 లక్షలు అవసరమౌ తాయి వాటిని గుప్తా ఫౌండేషన్ ద్వారా అందజేయా లని బడేటి చంటి కోరారు. ఈవేడుకలను పురస్కరి ంచుకుని మోహన్ గుప్తా ఏలూరులోని దక్షిణపు వీదిలో వెంకన్న చెరువు దగ్గర ఉన్న స్మశాన వాటిక అభివృద్ధికి కోటి రూపాయల విరాళాన్ని ప్రకటించారు. వంగాయగూడెం గుడ్ సమరిటన్ కేన్సర్ జనరల్ ఆసుపత్రికి 15 లక్షలతో అంబులెన్స్ వాహనాన్ని అందిస్తామన్నారు. ఇదే ఆసుపత్రిలో రోగులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి మరో మూడు లక్షలు వెచ్చించి మినరల్ వాటర్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఆకివీడు మండలం ఐ భీమవరంలో శ్రీ వెంకటేశ్వర వేద విజ్ఞాన పీఠానికి 4లక్షలతో ఎలక్ట్రిక్ ఆటో బహుకరి స్తామన్నారు. జిల్లాలోని జీలుగు మిల్లి మండలం వంకావారి గూడెంలో శివగోపాల్ లునాని వాల్మీకి విజ్ఞాన కేంద్రం, గోకరాజు లైలా గంగరాజుకు వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు అల్పా హారాన్నందించడానికి బ్యాంక్ ద్వారా వచ్చే 40 లక్షల రూపాయల వడ్డీని అందిస్తామని గుప్తా చెప్పారు. కృష్ణమూర్తి సాహిత్య పురస్కారం కింద 2024 ఏడాదికి గాను గుంటూరు జిల్లా ఎడ్లపాడుకు చెందిన నవలా రచయిత పోపూరి లలితకుమారి ( ఓల్గా)కు 3లక్షల రూపాయల నగదు పురస్కారం, ప్రశంసాపత్రాన్ని త్వరలో అందజేస్తామని చెప్పారు. ఈసందర్భంగా పలువురు పురప్రముఖులు మోహన్ గుప్తాను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గుప్తా ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీలో 'ఉచిత గ్యాస్ సిలిండర్' ప్రారంభం.. స్వయంగా టీ చేసిన సీఎం చంద్రబాబు



ఇచ్ఛాపురం: ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారు.మహిళా లబ్ధిదారు శాంతమ్మ ఇంటికి వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేశారు. అనంతరం స్వయంగా స్టవ్ వెలిగించి టీ చేసి తాగారు. శాంతమ్మ కుటుంబసభ్యులతో మాట్లాడారు.అనంతరం మరో లబ్ధిదారు ఇంటికి వెళ్లి ఒంటరి మహిళ పింఛను అందజేశారు. ఆ కుటుంబానికి ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. రేపటి నుంచే పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ 100 శాతం పూర్తిచేయాలి



పాలకోడేరు, నవంబర్ 01:ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ పంపిణీ 100 శాతం పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి అధికారులు ఆదేశించారుశుక్రవారం పాలకోడేరు మండలం మోగల్లు గ్రామం సచివాలయం-1 పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుని ఇంటి వద్దనే పెన్షన్ సొమ్మును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ ఒకటో తేదీనే నూరు శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని అన్నారు. పెన్షన్ దారులు ఎవరు ఇబ్బంది పడకుండా అధికారులు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందజేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఒక్క మొగల్లు సచివాలయం 1 పరిధిలో వృద్ధులు, వికలాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు 606 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు పెన్షన్ తో పాటు పి డి ఎస్ సరుకులు పంపిణీ కూడా అందజేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 2.33 లక్షలు లబ్ధిదారులకు రూ.96 కోట్లు ఉదయం నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. ఈరోజు సాయంత్రం కల్లా 100 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయటం జరుగుతుందని అన్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ మీకు ఎప్పటినుండి పెన్షన్లు వస్తున్నాయి ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారా అంటూ పెన్షన్ దారులను వివరాలును అడిగి తెలుసుకున్నారు. మాకు ఉదయాన్నే ఇంటికి తీసుకువచ్చి అధికారులు పెన్షన్ అందిస్తున్నారని ఎటువంటి ఇబ్బంది లేదని లబ్ధిదారుల చెప్పగా జెసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

**రేషన్ షాపులు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్**

శుక్రవారం మోగల్లు గ్రామంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గ్రామంలోని 25, 28 నెంబర్ రేషన్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిరుపేదలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఎలక్ట్రానిక్ కాటా తూకాన్ని తనిఖీ చేశారు. పంపిణీలో అవకతవకలు జరగకుండా, ఒక్క ఫిర్యాదు రాకుండా సకాలంలో పంపిణీ జరగాలన్నారు. ప్రజల నుండి ఎటువంటి ఫిర్యాదు వచ్చినా తక్షణం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చౌక ధరల దుకాణం షాపులో స్టాకు రూమ్, రిజిస్టర్ లను పరిశీలించారు. రిజిస్టరులో ఉన్న స్టాకు ప్రకారం రూమ్ లో ఉన్న స్టాకును లెక్కించారు. కందిపప్పు, పంచదార తదితర రేట్లు సరుకులు బోర్డుపై ఉంచాలన్నారు. పౌర పంపిణీ ద్వారా పేదల కొరకు ప్రభుత్వం పంపిణీ చేసే బియ్యం, నిత్యవసర సరుకులను అక్రమంగా అమ్మిన వారి పైన కొనిన వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం పేదల కొరకు సరఫరా చేస్తున్న బియ్యం కందిపప్పు, పంచదార వంటి సరుకులను కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించే బాధ్యత మనపై ఉందన్నారు. రేషన్ డీలర్స్ మరియు ఎం.డి.యు ఆపరేటర్స్ క్రమం తప్పకుండా తహశీల్దారు కార్యాలయంలో సమావేశాలు నిర్వహించి వారికి పంపిణీపై ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు, సూచనలు జారీ చేయాలన్నారు. పేద ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించే నిత్యవస వస్తువులు నాణ్యతలో గాని, తూకంలో తరుగుదలగాని ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదన్నారు. నిత్యవసర సరుకులు పంపిణీ విధానంలో ఎటువంటి అవకతవకలు జరిగిన సంబంధించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. అనంతరం మోగల్లు కోరుకొల్లు రహదారి పక్కన పోరంబోకు స్థలంలో నివాసం ఉంటున్న వారి ఇంటిని పరిశీలించి ఇంటి పన్ను కడుతున్నారా అని ఆరా తీశారు అధికారుల నుండి కట్టడం లేదని సమాధానం రావడంతో లేఅవుట్ లో స్థలం కేటాయించి ఆక్రమణ తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంలో తహసిల్దార్ ఎన్.బి.విజయలక్ష్మి, ఎం డి ఓ వి. రెడ్డియ్య, గ్రామ సర్పంచ్ మల్లీ పూడి కృష్ణకుమారి, సివిల్ సప్లై డిటి జి .ఆది శేషయ్య, సచివాలయం కార్యదర్శులు సుజాత, వీరమల్లు మహాలక్ష్మి, వీఆర్వో పి.సురేష్, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయండి

## డిఆర్ఓకి వినతిపత్రం అందజేసిన దళిత సేన అధ్యక్షులు రవిప్రకాష్



ఏలూరు,,నవంబర్ 01:ఆక్రమణకు గురైన సాగుభూమి పై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయండి దళిత సేన నేతలు విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావుని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ కలిసి జిల్లాలోని లింగపాలెం మండలం మఠంగూడెం గ్రామానికి చెందిన దాదిని బోయిన చంద్రశేఖర్ యొక్క సాగు భూమి ఇటీవల ఆక్రమణకు గురై తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నా రని ఈ విషయమై సమగ్ర విచారణ జరిపించాలని బాధితులకు న్యాయం చేయాలని రవి ప్రకాష్ కోరారు. ఈవిషయ మై విచారణ చేయిస్తామని డిఆర్ఓ పేర్కొన్నారు. డిఆర్ఓని కలిసిన వారిలో దళిత సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లక్క పాము చంటి, బాధితుడు ఉన్నారు.

# ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై అదిరిపోయే శుభవార్త

ఇదే సమయంలో వైఎస్ జగన్ పైన తీవ్రవ్యాఖ్యలు చేసిన ఆయన తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని మాజీ ముఖ్యమంత్రి జగన్ కు చంద్రబాబు ప్రభుత్వం పై మాట్లాడే అర్హత లేదని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. అధికారంలో ఉన్న సమయ ంలో రాష్ట్రం కోసం ఏ ఒక్క పని చేయలేదన్నారు.ప్రతిపక్ష హోదా కూడా లేని పార్టీగా మిగిలిపోయిన వైసీపీ అధినేత జగన్ మాటలను జనాలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన ఎద్దేవా చేశారు. రెండు రోజులు ఆంధ్రప్రదేశ్లో, ఐదు రోజులు బెంగుళూరు ప్యాలెస్ లో ఉండే జగన్మోహన్ రెడ్డికి ఏపీ ప్రజల గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణంగా ప్రజల మద్దతు ఉందని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన మాట మేరకు అన్ని పథకాలను అమలు చేసి ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

# బాణసంచా పేలుడులో మృతుడి కుటుంబానికి మంత్రి పార్థసారథి పరామర్శ

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈ దుర్ఘటన జరగటం హృదయ విచారకరమని, చాలా బాధాకరమని అన్నారు. బాణాసంచా పేలుడులో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తున్నానన్నారు. మృతి చెందిన వారి కుటుంబానికి మున్సిపల్ కార్పొరేషన్ తరపున రెండు లక్షల రూపాయలు, పార్టీ తరఫున ఒక లక్ష రూపాయలు అందజేస్తామన్నారు. క్షతగాత్రులకు 20వేల రూపాయలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ మరియు అగ్నిమాపక శాఖ వారు ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు.వీరి వెంట ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబారిష్,తహసీల్దార్ జి. వి.శేషగిరి తదితరులున్నారు.

# దెందులూరులో దీపం పథకం ఉచిత గ్యాస పనులు పంపిణీ



దెందులూరు ,, నవంబర్ 01: తెలుగుదేశం పార్టీ . కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరతామని అందులో భాగంగా ఆధార్ రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ బండ్లను ఉచితంగా తమ కూటమి ప్రభుత్వం అందిస్తుందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ ముఖ్య కేంద్రం దెందులూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు.) దెందులూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి. గ్రామ టిడిపి అధ్యక్షుడు యిప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్. గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ. ఎంపీటీసీ పెనుబోయిన శేషారత్నం. వీరమాచినేని ప్రభాకర్ . మోతుకూరి నాని బాబు తదితరులు. అధికారుల ఆధ్వర్యంలో దీపం పథకం లో భాగంగా ఉచిత గ్యాస్ బండ్లలను పంపిణీ కార్యక్రమాన్ని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గంలో రూ. 20 కోట్ల రూపాయలతో దెందు లూరు- పంగిడిగూడెం. రహదారితో పాటు జాతీయ రహదారి ఉంద్రాజ వరం అడ్డరోడ్డు. కొవ్వలి హై స్కూల్ రోడ్డు తో పాటు పలు రహదారులకు సంక్రాంతి లోపు రహదారులన్నీ పనులను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్. కలపాల చంద్రశేఖర్ బుజ్జి. టిడిపి నేత తాత సత్యనారా యణ. బొప్పన సుధా. యలమర్తి శీను బాబు. సంపంగి వేణుగోపాల తిలక్. మండల పార్టీ కార్యదర్శి నాగ న్న బోయిన సత్యనారాయణ. తెలుగు దేశం పార్టీ నాయకులు. జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం దెందులూరు వెలమపేటలో ఇంటికి వెళ్లి దీపం పథకంలో గ్యాస్ బండను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో దెందులూరు క్రీడా విద్యార్థుల ప్రతిభ



దెందులూరు నవంబర్ 01: జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యం లో జరిగిన జిల్లాస్థాయి ఆల్ ఇండియా ప్రభుత్వ సివిల్ సర్వీసెస్ ఉద్యోగుల ఆటల పోటీలలో దెందులూరు నియోజకవర్గం క్రీడా ఉపాధ్యాయులు తమ ప్రతిభను దెందులూరు మండలం పోతునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ హసేన్ వలి చెస్ క్యారం బోర్డు మ్యూజిక్ పోటీలలో మరియు ఎస్ వి కే డి నాగరాజు బాబు షాట్ పుట్ డిస్కస్ త్రో టేబుల్ టెన్నిస్ పోటీలలో మరియు ఎం కృష్ణారావు ఫిజికల్ డైరెక్టర్ లాంగ్ జంప్ కోకో రెజ్లింగ్ పోటీలలో గెలుపొందారు .అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొవ్వలి ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాసరావు సాట్ పుట్ లో గెలుపొందారు. నవంబర్ మొదటి వారంలో విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ప్రభుత్వ సివిల్ సర్వీస్ ఉద్యోగుల ఆటల పోటీలలో పాల్గొంటారని కొవ్వలి ప్రధానోపాధ్యాయులు శ్రీ శర్మ మరియు పోతునూరు హెచ్ఎం ఎస్.కె వలి తెలియజేశారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన ఉపాధ్యాయులను ఎంఈఓ లు ఆర్ ఐ పి ఎం మనోహర్ గోపన్నపాలెం పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు నాయకులు పలువురు అభినందించారు.

# ఏలూరులో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ..

## 7 వ డివిజన్ తూర్పు వీధిలో అట్టహాసంగా ప్రారంభమైన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం



ఏలూరు,రాయల్ జర్నలిజం, నవంబర్ 01: జిల్లాలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరుగుతోందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) పేర్కొన్నారు. స్థానిక 7 వ డివిజన్ తూర్పు వీధిలోని దాసాంజనేయ స్వామి గుడి రోడ్డులో జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, టిడిపి నాయకులు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబుతో కలసి పాల్గొన్నారు. తూర్పు వీధిలో లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి, స్వయంగా పెన్షన్లు అందజేయడంతో వారి కళ్ళల్లో ఆనందం వ్యక్తమైంది.. 7 వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగింది. ఈరోజు నవంబర్ ఒకటవ తేదీ కావడంతో పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం 5:30 ని.ల నుండే ప్రజాప్రతినిధులు, అధికారులు పెన్షన్ల పంపిణీలో నిమగ్నమైయ్యారు.. లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడంతో పాటు సిబ్బందికి పలు సూచనలు చేశారు.. లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి, పెన్షన్ మొత్తాలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో పేదలకు మేలు జరుగుతోందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే పెన్షన్ల పెంపు హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు.. ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు చేపట్టిన చర్యలు, అందించిన పథకాలు, చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను ప్రజలకు సవివరంగా వివరిస్తూ, వారిలో భరోసా నింపుతూ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అందర్నీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగానే పలు డివిజన్‌లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంతో పాటూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.. మొదటి రోజే జిల్లాలో నూరుశాతం పెన్షన్ల పంపిణీ పూర్తిచేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మొత్తం 2 లక్షల 65 వేల 992 మందికి 113 కోట్ల 67 లక్షల రూపాయలను ఫెన్షన్లుగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఏలూరు జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, కో ఆప్షన్ సభ్యులు ఎస్.ఎమ్.ఆర్. పెదబాబు మాట్లాడుతూ పండుగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ జరుగుతోందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచిన పెన్షన్ మొత్తాలను లబ్ధిదారులకు అందజేయడంతో వారంతా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.. 7వ డివిజన్ లో మొత్తం 27 వేలమందికి 12 కోట్ల 50 లక్షల రూపాయలు పెన్షన్లుగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, టిడిపి నాయకులు మారం అను,చోడే బాలు, స్థానిక 7వ డివిజన్ జనసేన ఇంచార్జీ తెలగ్రపు వీరబాబు, డివిజన్ ప్రెసిడెంటు కొమ్మన శ్రీకాంత్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ శాంత శంకర్,డివిజన్ సెక్రటరీ కొమ్మన లక్ష్మణరావు, కమిటీ సభ్యులు మొతికి పోశయ్య , బూడిద శివ,బల్ల మల్లి, టీడీపీ డివిజన్ ఇంచార్జి రాజా మురళీ,డివిజన్ కార్యకర్తలు, మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు , వీర మహిళలు, జనసైనికులు, మెగా అభిమానులు పాల్గొన్నారు..

# విమానం దిగుతుండగా కుప్పకూలిన పాక్ అధ్యక్షులు.. కాలు విరిగి ఆసుపత్రిపాలు..!

న్యూఢిల్లీ : పాకిస్థాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ బుధవారం గాయపడ్డారు. పాక్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ బుధవారం(అక్టోబర్ 30) దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు, అక్కడ విమానం నుండి దిగుతుండగా, అదుపుతప్పి పడిపోయారు.దీంతో ఆయన కాలు విరిగింది. అయితే ఈ విషయాన్ని ఆయన కార్యాలయం గురువారం వెల్లడించింది. రాష్ట్రపతి భవన్ నుండి అందిన సమాచారం ప్రకారం, కిందపడిపోయిన తరువాత, అతన్ని వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.చెకప్ తర్వాత, వైద్యులు అతని కాలికి ప్లాస్టర్ వేశారు. ఈ ప్లాస్టర్ అతని కాలికి నాలుగు వారాలు అంటే ఒక నెల పాటు ఉంటుందని చెబుతున్నారు. దీంతోపాటు, అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపినట్లు తెలుస్తోంది. పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. 69 ఏళ్ల అధ్యక్షుడు అసిఫ్ అలీ గత కొన్నేళ్లుగా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు.గత ఏడాది మార్చిలో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో అతనికి కంటి శస్త్రచికిత్స జరిగింది. 2022




సంవత్సరంలో, ఛాతీ ఇన్ఫెక్షన్ చికిత్స కోసం అతను ఒక వారం పాటు కరాచీలోని డాక్టర్ జియావుద్దీన్ హాస్పిటల్‌లో చేరారు. అయితే, అతని అనారోగ్య పుకార్ల మధ్య, అతని వ్యక్తిగత వైద్యుడు, సన్నిహిత స్నేహితుడు డాక్టర్ అసిమ్ హుస్సేన్, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ X లో అతని ఆరోగ్యం గురించి సమాచారం ఇస్తూ, అతను పూర్తిగా క్షేమంగా ఉన్నారని చెప్పారు.

# కాళ్లు మొక్కి మరీ కాల్పులు.. దీపావళి రోజు దారుణం

దిల్లీ: కుటుంబమంతా కలిసి సంతోషంగా దీపావళి పండుగ చేసుకుంటుండగా.. తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు నిందితులు మంచిగా మాట్లాడినట్టే మాట్లాడి తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. దిల్లీలోని షహదర ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.గురువారం రాత్రి ఆకాశ్ శర్మ (44), తన కుమారుడు, మేనల్లుడితో కలిసి ఇంటి బయట దీపావళి టపాసులు కాలుస్తున్నారు. అప్పుడే ద్విచక్రవాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు శర్మ ఇంటి ముందు ఆగారు. వారిలో టీనేజర్ ఒకరు అతడి దగ్గర ఆశీర్వాదం తీసుకున్నాడు. పక్కనే నిలబడిన మరో వ్యక్తి వెంటనే తుపాకీ తీసుకొని ఐదురౌండ్ల కాల్పులు జరపడంతో శర్మ ప్రాణాలు కోల్పోయాడు. నమ్మించి మరీ ఈ హత్యకు పాల్పడటంతో అక్కడున్నవారు హతాశులయ్యారు. వెంటనే తేరుకున్న మేనల్లుడు పారిపోతున్న షూటర్లను వెంబడించాడు. దాంతో నిందితులు అతడిపైనా కాల్పులు జరిపారు. దాంతో ఆ పిల్లాడు చనిపోయాడు. గాయాలపాలైన శర్మ కుమారుడు ఆసుపత్రిలో



చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం ఈ ఘటన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ద్విచక్రవాహనంపై వచ్చిన టీనేజర్.. డబ్బు అప్పుగా ఇచ్చాడని, అభిషేక్ శర్మ దానిని తిరిగి ఇవ్వలేదని పోలీసులు ప్రాథమికంగా వెల్లడించారు. దీనికి సంబంధించి మృతుడిపై ఇదివరకే కేసు నమోదైందని అన్నారు. ఈ కేసులో సదరు టీనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్య కోసం అతడు షూటర్‌కు సుపారీ ఇచ్చాడని చెప్పారు.

# హైదరాబాద్ - విజయవాడ హైవేపై వెళ్లే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. కేంద్రం కీలక నిర్ణయం..!




అమరావతి : తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే హైదరాబాద్ – విజయవాడ హైవేపై వెళ్లే ప్రయాణికులకు గుడ్ న్యూస్. ఎంతో కీలకమైన ఈ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా విస్తరణకు మోక్షం కలిగింది.దేశంలోనే అత్యంత వాహనాల రద్దీ కలిగిన హైదరాబాద్ – విజయవాడ హైవేపై నిత్యం రక్తసిక్తమవుతోంది. ఈ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల నివారణకు హైవేను ఆరు లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.తెలంగాణ ఏపీ రాష్ట్రాలకు జాతీయ రహదారి నెంబర్ 65 కీలకమైనది. హైదరాబాద్ నుంచి విజయవాడ మధ్య యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం నుంచి ఏపీలోని నందిగామ వరకూ ఉన్న 181.50 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను ఆరు లైన్లుగా విస్తరించేందుకు 2010లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జీఎమ్మార్ సంస్థకు బాధ్యతలు అప్పజెప్పింది. కానీ 181.50 కిలోమీటర్ల రోడ్డును రూ.1740 కోట్లతో నాలుగు లైన్లుగా విస్తరించింది. ఆ సమయంలోనే ఆరు లేన్ల రహదారి కోసం భూసేకరణ చేశారు. 2012లో జీఎమ్మార్.. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్ ప్లాజాల ద్వారా టోల్ వసూలు చేస్తోంది. ఇలా 2025 జూన్ వరకూ టోల్ వసూలు చేసుకునేందుకు జీఎమ్మార్ కు గడువు ఉంది. నిత్యం ప్రమాదాలతో ఈ హైవే రక్తసిక్తంగా మారుతుండడంతో ఆరు లైన్లుగా విస్తరించాలనే ప్రతిపాదన వచ్చింది. ఈ హైవేని ఎట్టకేలకు ఆరులేన్ల రహదారిగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుంది. రెండేండ్లలోగా ఈ హైవే ఆరు లేన్ల రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

**17బ్లాక్ స్పాట్‌లలో నిత్యం ప్రమాదాలు..**

దేశంలోనే అత్యంత వాహనాల రద్దీ కలిగిన ఈ హైవేపై ప్రమాదాలతో నిత్యం రక్తసిక్తమవుతోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై 17బ్లాక్ స్పాట్‌లను గుర్తించారు. చౌటుప్పల్, పెద్దకాపర్తి, చిట్యాల, కట్టంగూరు, ఇనుపాముల, టేకుమట్ల, సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఈనాడు జంక్షన్, జనగాం ఎక్స్‌రోడ్డు, పిల్లలమర్రి ఎక్స్‌రోడ్డు, దురాజ్‌పల్లి, ముకుందా పురం, ఆకుపాముల, కొమరంబండ, కట్టకొమ్ముగూడెం, మేళ్ళచెర్వు ఎక్స్‌రోడ్డు, మునగాల ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రాంతాలుగా గుర్తించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఫ్లైఓవర్లు లేకపోవడంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 569 రోడ్డు ప్రమాదాలు జరగ్గా 56 మంది మృతి చెందారు. ఈ కిల్లర్ రోడ్డుపై వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో సగటున రోజుకు రెండు ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ..**

ఉమ్మడి నల్లగొండ జిల్లా మీదిగా వెళుతున్న NH65ను ఆరు లైన్లుగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవ తీసుకున్నారు. కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిని ఒప్పించి ఆరు లైన్ల విస్తరణకు నిధులు తెప్పించారు. మరోవైపు ఈ హైవేపై ఉన్న 17 బ్లాక్ స్పాట్స్ వద్ద మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దిద్దుబాటు పనులకు ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేశారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ల నిర్మాణం, సైన్ బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. బ్లాక్ స్పాట్స్ దిద్దుబాటు పనులను రామ్ కుమార్ సంస్థ చేపడుతోంది. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి ఆరు లైన్ల విస్తరణతోనైనా ప్రమాదాలకు చెక్ పడుతుందని జిల్లా వాసులు భావిస్తున్నారు.

# మొబైల్ యూజర్లకు గుడ్‌న్యూస్.. ఇక నో టెన్షన్.. టెలికాం రంగంలో కొత్త రూల్స్!




అమరావతి : దేశంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ప్రజలను మోసం చేసేందుకు సైబర్ దుండగులు రోజుకో కొత్త మార్గాలను అవలంబిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ మోసాలను అరికట్టేందుకు యాక్షన్ ప్లాన్స్‌ను అమలు చేస్తూ వాటిని వదిలించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తోంది.టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా తమ సిమ్ కార్డ్ వినియోగదారుల డేటాను సురక్షితంగా ఉంచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని టెలికాం ఆపరేటర్లను ఆదేశిస్తోంది. ఈ ప్రాసెస్ నవంబర్ 1 నుంచి ప్రారంభం కానుంది.

**స్కామర్లను నివారించడం సులభం:**ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ కస్టమర్లకు స్కామర్‌లను నివారించడం సులభం అవుతుంది. నవంబర్ 1 నుంచి సిమ్ కార్డులకు సంబంధించిన నిబంధనలు అమలులోకి రావచ్చు.ఫేక్ కాల్స్, మెసేజ్‌లను అరికట్టేందుకు ప్రభుత్వం నిబంధనలు మార్చిందని, ఫేక్ కాల్స్ ఆపాలని టెలికాం ఆపరేటర్లకు ఆదేశాలు జారీ చేసింది. మోసగాళ్లు ఫేక్ కాల్స్, మెసేజ్ ల ద్వారా ప్రజలను మోసం చేసి వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారు.

**కొత్త నిబంధనలు ఏమిటి?**

కొత్త రూల్ ప్రకారం, ఫోన్‌కు వచ్చే కాల్స్, మెసేజ్‌లను టెలికాం ఆపరేటర్లు ముందే స్క్రీనింగ్ చేస్తారు. ఈ నంబర్లలోని కొన్ని కీలకపదాలను గుర్తించడం ద్వారా ఆ సందేశాలు, కాల్‌లు వెంటనే బ్లాక్ చేసేస్తారు. ఇది కాకుండా సిమ్ కార్డ్ వినియోగదారులు ఫిర్యాదు చేసినా, ఆ సందేశాలు, కాల్ నంబర్లు బ్లాక్ చేస్తారు. మోసాన్ని అరికట్టడంలో సహాయపడే ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి.

# అతడు వారం రోజులుగా ఎయిర్‌పోర్ట్ లో దాక్కున్నాడు.. కుట్ర వెలుగులోకి రావడంతో అంతా షాక్..

న్యూఢిల్లీ :హర్యానాలోని కురుక్షేత్రకు చెందిన ఓ వ్యక్తి ఏకంగా వారం రోజులు టెర్మినల్‌లో అత్యంత భద్రత ఉన్న ప్రదేశంలో దాగి ఉండటంతో ఆ ఎయిర్‌పోర్ట్‌లో కలకలం రేగింది.ఈ సమయంలో భద్రతా ఏజెన్సీలు గమనించకపోవడం, అతని చట్టవిరుద్ధ చలవలను గుర్తించకపోవడం చర్చనీయాంశమైంది. సదరు వ్యక్తి నకిలీ పాస్‌పోర్ట్, ఇతర ప్రయాణ పత్రాలు పొందిన తర్వాత బొలీవియాకు ప్రయాణించేందుకు ఇమ్మిగ్రేషన్ కౌంటర్‌కు చేరుకున్నప్పుడు ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఐజీఐ ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీకి చెందిన సీనియర్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, కురుక్షేత్రలోని అచనైచా గ్రామానికి చెందిన గౌరవ్ అనే వ్యక్తి వీసా ఆన్ అరైవల్ సౌకర్యంతో ఎథియోపియా రాజధాని అడిస్ అబాబాకు ప్రయాణించాడు. అక్కడి నుంచి బ్రెజిల్‌లోని సావోపాలో ట్రాన్సిట్ చేసి బొలీవియాకు చేరుకోవాల్సి ఉంది. అయితే, సావోపాలో అడుగుపెట్టిన తర్వాత తిరుగు ప్రయాణ టికెట్ లేకపోవడం వల్ల అతన్ని బొలీవియాకు పంపించేందుకు స్థానిక ఏజెన్సీలు నిరాకరించాయి. ఈ పరిస్థితుల్లో, గౌరవ్ ఒక ఏజెంట్ సహాయంతో విమానాశ్రయం ట్రాన్సిట్ ప్రాంతంలో దాగి ఉండిపోయాడు.

**మలేషియా పాస్‌పోర్ట్ కోసం వారం రోజుల్లో ఏర్పాట్లు**

గౌరవ్ అతని ఏజెంట్ అలీ ద్వారా మరొక పేరుతో కొత్త పాస్‌పోర్ట్ కోసం వారం రోజులు వేచి ఉన్నాడు. ఈ సమయంలో అతను ట్రాన్సిట్ ప్రాంతంలోని ఫుడ్ కోర్ట్‌లో తినడం ద్వారా



జీవనం కొనసాగించాడు. వారం రోజుల్లోనే అలీ, మలేషియా పాస్‌పోర్ట్‌ను "సేయర్స్ వర్గాస్ జీసస్ శాంటోస్ ఇవాన్" పేరుతో ఏర్పాటుచేసి గౌరవ్‌కు అందజేశాడు.

**మరోసారి గుట్టు రట్టు**

కొలంబియాకు వెళ్లేందుకు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్దకు చేరుకున్నప్పుడు గౌరవ్ అసలు రహస్యం బయటపడింది. ఇమ్మిగ్రేషన్ అధికారులు గౌరవ్‌ను అదుపులోకి తీసుకుని అతన్ని ఫ్లైట్ నంబర్ ET-688 ద్వారా ఢిల్లీ ఐజీఐ ఎయిర్‌పోర్ట్‌కు పంపించారు. అక్కడికి చేరిన వెంటనే అతన్ని ఇమ్మిగ్రేషన్ బ్యూరోకి అప్పగించారు. ప్రాథమిక విచారణ అనంతరం ఐజీఐ ఎయిర్‌పోర్టు పోలీసులు నిందితుడిపై సంబంధిత సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మత్స్య 6000: 12 గంటల్లో పాతాళయాత్ర

న్యూఢిల్లీ :భారత్ అంతరిక్షాన్నే కాదు.. సముద్రాలను కూడా అన్వేషించాలనే లక్ష్యంతో చకచకా అడుగులు వేస్తోంది. దీనిలోభాగంగా 'సముద్రయాన్' ప్రాజెక్టను వేగంగా ముందుకుతీసుకెళుతోంది.దాదాపు 12 గంటల వ్యవధిలో సముద్రంలో 6,000 మీటర్ల లోతుకు వెళ్లి బయటకు వచ్చేందుకు వీలుగా ఓ ప్రత్యేకమైన డైవింగ్ మెషీన్‌ను కూడా సిద్ధం చేసింది. దీనికి మత్స్య–6000 అని పేరు పెట్టింది. అందులో ఉండే సభ్యుల కోసం ప్రత్యేక ఆహారాన్ని కూడా డీఆర్‌డీవో సిద్ధం చేసింది. ఆ విశేషాలేంటో చదవండి.

**అత్యవసర పరిస్థితులను తట్టుకొనేలా..**

అత్యవసర పరిస్థితులను తట్టుకొనేలా ఈ మత్స్య–6000 సబ్‌మెర్సిబుల్ వెహికల్‌ను సిద్ధం చేశారు. సంక్లిష్ట సమయంలో 96 గంటలపాటు సిబ్బంది దీనిలో ఉండేలా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 67 ఆక్సిజన్ సిలిండర్లు పని చేస్తుంటాయి. మొత్తంగా ఇది సముద్రంలోని అత్యంత లోతైన ప్రదేశంలో 108 గంటలు ఉండగలదు. సముద్రగర్భంలోకి వెళ్లడానికి 3 గంటలు, రావడానికి 3 గంటలతో పాటు పరిశోధన కోసం 6 గంటలు ఉండేలా ఏర్పాట్లు చేశారు.సముద్రంలో 6 వేల మీటర్ల కిందకు వెళితే 'మత్స్య'పై ఒత్తిడి 596 రెట్లు ఉంటుంది. ఇది 1,848 ఏనుగుల బరువుకు సమానం. తొలుత దీనిని శక్తిమంతమైన కార్బన్ ఫైబర్‌తో తయారుచేయాలని భావించారు. కానీ కొన్ని సమస్యల కారణంగా ఆ ఆలోచనని విరమించుకొన్నారు. దాదాపు 80 ఎంఎం మందంతో ఉన్న టైటాన్ అలాయ్ దీనికి వాడారు. దాదాపు 2.1 మీటర్లు ఉన్న ఈ సబ్‌మెర్సిబుల్ దాదాపు 600 రెట్ల నీటి ఒత్తిడిని తట్టుకోగలదు.నీటి అడుగున కెమోసింథటిక్ బయోడైవర్సిటీ, తక్కువ ఉష్ణోగ్రతలో ఉన్న మీథేన్, హైడ్రోథర్మల్ వెంట్స్ వంటి వాటిపై పరిశోధనలు చేస్తుంది. అంతేకాదు భవిష్యత్తులో సముద్రగర్భ పర్యటకం అభివృద్ధి కోసం కూడా దీనిని వినియోగించనున్నారు.

**ప్రత్యేక వ్యవస్థల అభివృద్ధి..**

సముద్రయాన్‌కు సంబంధించిన డిజైన్ వర్క్‌ను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ సిద్ధం చేస్తోంది. వీటిల్లో




లైఫ్ సపోర్ట్ సిస్టమ్, బ్యాటరీలు, కమ్యూనికేషన్ పరికరాలు, ఆహారం, వేస్ట్ మేనేజ్‌మెంట్, ఆక్సిజన్, కార్బన్ డైఆక్సైడ్‌ను బయటకు పంపే వ్యవస్థను ఏర్పాటుచేసింది. సభ్యుల కోసం రక్షణ రంగ పరిశోధన సంస్థ ప్రత్యేకంగా ఆహారాన్ని సిద్ధం చేసింది. ఇప్పటికే గగన్‌యాన్ కోసం పనిచేసిన అనుభవం దీనికి ఉపయోగపడింది.

**సవాళ్లు ఉన్నాయి..**

సముద్రగర్భంలో లోతుకు వెళ్లే కొద్దీ సవాళ్లు ఎదురవుతాయి. అక్కడ కాంతి 100 మీటర్లకు మించి ప్రసరించదు. ఆపై మొత్తం చీకటే. దీనికితోడు కమ్యూనికేషన్లకు వాడే ఎలక్ట్రో మాగ్నెటిక్ తరంగాలు ఇక్కడ ప్రభావం కోల్పోతాయి. దీంతో శబ్దం ఆధారంగానే కమ్యూనికేషన్లపై ఆధారపడాలి. ఈ తరంగాలు చాలా నిదానంగా నీటిలో ప్రయాణించడం మరో సమస్య. మామూలుగా ఇక్కడ శబ్ద వేగం దాదాపు 8 సెకన్లు నెమ్మదిగా ఉంటుంది. అత్యవసర వేళల్లో ఉపరితలంపై ఉన్న రీసెర్చి నౌకకు సందేశాలు పంపడం కత్తి మీద సామే.

**సాగర్‌నిధి నుంచి జలప్రవేశం..**

మత్స్య–6000ను సముద్ర జలాల్లోకి పంపేందుకు ప్రత్యేకంగా సాగర్‌నిధి అనే రీసెర్చి నౌకను సిద్ధం చేశారు. నీటి ఉపరితలంపై నుంచి డీప్ సీ మెషీన్‌కు ఇది సహకరిస్తుంది. ఈ ప్రాజెక్టు విజయవంతమైతే సముద్రలోతులను అన్వేషించగల సామర్థ్యం ఉన్న అమెరికా, రష్యా, జపాన్, ఫ్రాన్స్, చైనాల క్లబ్‌లోకి భారత్ కూడా అడుగుపెడుతుంది.

# ఒకే ఒక్కడు.. ఏకంగా 400 మందికి పైగా లైంగికంగా.. వెలుగులోకి బిలియనీర్ నిర్వాకం..!



న్యూఢిల్లీ : ఒకే ఒక్కడు ఏకంగా 400 మందిని లైంగికంగా వేధించాడు. బ్రిటన్‌లో జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈజిప్ట్ బిలియనీర్ మహమ్మద్ అల్ ఫాయిద్ తమను లైంగికంగా వేధించాడని వందలాది మంది బాధితులు యూకే లాయర్లను ఆశ్రయిస్తున్నారు.బ్రిటన్‌లో హారోడ్స్ డిపార్ట్‌మెంటల్ స్టోర్ యజమాని తమపై లైంగిక దాడికి పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. అయితే ఆయన 2023లోనే మరణించాడు. ఈనేపథ్యంలో "ది జస్టిస్ ఫర్ హారోడ్స్ సర్వైవర్స్ గ్రూప్" సంస్థను ఇప్పటివరకు 421 మంది మహిళలు ఆశ్రయించారు.దాదాపు 30 ఏళ్లపాటు మహమ్మద్ అల్ ఫాయిద్ మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డట్లు ఫిర్యాదులు అందాయని పోలీసులు చెబుతున్నారు. బాధితుల్లో కొందరు స్టోర్‌కు సంబంధించిన మహిళలు కాగా.. మరికొందరు ఫుల్‌హామ్ ఫుట్‌బాల్ క్లబ్, పారిస్‌లోని రిట్జ్ హోటల్ ఇతర సంస్థలకు చెందినవారు ఉన్నారు. అల్ ఫాయిద్ చేసిన అరాచకాలకు చుట్టుపక్కల ఉన్నవారు సహకరించడంతో అతడి పాపాల చిట్టా పెరిగిపోయిందని న్యాయవాదులు అంటున్నారు. బాధితుల్లో చాలావరకు యూకేకు చెందినవారే ఉన్నారు. కానీ, తమను ప్రపంచం నలుమూలల నుంచి పలువురు సంప్రదిస్తున్నట్లు వెల్లడించారు. అల్‌ఫాయిద్ తన చుట్టుపక్కల ఉన్న ప్రతి యువతిని టార్గెట్ చేసేవాడని తెలిపారు.బ్రిటన్‌లోని అత్యంత సంపన్న కుటుంబాల్లో అల్ ఫాయిద్‌లు ఒకరు. మహమ్మద్ కుమారుడు దోడీ అల్‌ఫాయిద్, బ్రిటన్ మాజీ రాణి దయానాతో ప్రయాణిస్తూ.. 1997లో జరిగిన రోడ్డు ప్రమాదంలో దయానాతో సహా ప్రాణాలు కోల్పోయాడు. ఇక మహమ్మద్ అల్ ఫాయిద్ 94 ఏళ్ల వయసులో గతేడాది ఆగస్టులో మరణించాడు.

# ఇజ్రాయెల్ సైనిక స్థావరాలపై ప్రతిదాడికి సిద్ధం కావాలి..! ఇరాన్ సుప్రీంలీడర్

న్యూఢిల్లీ : ఇరాన్ సైనిక స్థావరాలు, క్షిపణి తయారీ కేంద్రాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతిదాడి చేస్తామని టెహ్రాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఈనేపథ్యంలో ఇజ్రాయెల్‌పై ప్రతిదాడికి సిద్ధం చేయాలని ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీఖమేని తన దళాలను ఆదేశించినట్లు తెలుస్తుంది. ఈమేరకు ఓ వార్తాసంస్థ కథనాన్ని ప్రచురించింది. కథనం ప్రకారం.. ఇటీవల ఇజ్రాయెల్ జరిగపిన దాడుల్లో జరిగిన నష్టం, ప్రతిదాడికి సంబంధించి ఇరాన్ అధికారులు చర్చలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ చర్చల సమయంలో జాతీయ భద్రతామండలి రూపొందించిన ప్రణాళికలపై ప్రతిదాడికి సిద్ధం చేయాలని అలీఖమేనీ తన సైనిక అధికారులను ఆదేశించినట్లు వర్గాలు వెల్లడించాయి. ఇందులోభాగంగా టెహ్రాన్ దళాలు టెల్‌అవీవ్‌కు చెందిన సైనిక స్థావరాల జాబితాను రూపొందిస్తున్నట్లు కథనంలో వెల్లడైంది. మరోవైపు ఇరాక్ భూభాగం నుంచి ఇరాన్ తన అనుకూల మిలిటెంట్ల ద్వారా దాడికి పాల్పడుతుందని ఇజ్రాయెల్ నిఘావర్గాలు భావిస్తున్నాయి. 'ఐడీఎఫ్, భద్రతా సేవలకు నేను నిర్దేశించిన అత్యున్నత లక్ష్యం ఇరాన్ అణ్వాయుధాలను సాధించకుండా నిరోధించడమే. దీంతో టెహ్రాన్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఇరాన్ నాయకుల అహంకారపు మాటలు నేడు అక్కడి వాస్తవాన్ని కప్పిపుచ్చలేవు. మునపటికంటే మాకు ఎక్కువ స్వేచ్ఛ ఉంది. మేము వారి భూభాగంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పేర్కొన్నట్లు ప్రధాని కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

# ౯౦ నిమిషాల్లో టీసీఎస్ తెచ్చా: లోకేశ్

అమరావతి : అమెరికా పర్యటనలో ఏపీ మంత్రి నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ప్రపంచమంతా ఏపీవైపు చూస్తుందంటే అందుకు కారణం సీఎం చంద్రబాబే అన్నారు. ఐటీ మంత్రిగా టాటా చైర్మన్ చంద్రశేఖరన్‌తో కేవలం 90 నిమిషాలు చర్చించి టీసీఎస్ తేగలిగానంటే దానికి కారణం కూడా చంద్రబాబే అన్నారు. ఒక్క మెయిల్‌తో సత్యనాదెళ్ల అపాయింట్ మెంట్ ఇచ్చారని, తాను ఏదిగ్గజ కంపెనీ వద్దకు వెళ్లినా రెడ్ కార్పెట్‌తో వెల్కమ్ చెబుతున్నారన్నారు.



**ఏపీకి బయల్దేరిన లోకేశ్**

మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటన ముగిసింది. ఇవాళ ఏపీకి బయల్దేరారు. వారం రోజుల తన పర్యటనలో వివిధ సంస్థల ప్రతినిధులు, సీఈవోలు, ప్రెసిడెంట్‌లు, వైస్ ప్రెసిడెంట్లతో భేటీ అయిన లోకేశ్.. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. యువతలో నైపుణ్యాభివృద్ధి, స్మార్ట్ సిటీ కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. ఈ-గవర్నెన్స్, డిజిటల్ విద్యకు ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

**చంద్రబాబు పాలనలో ఏపీకి పూర్వ వైభవం**

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి దిగ్గజ సంస్థలు ఏపీకి క్యూ కడుతున్నాయి. పోలవరం, రాజధాని అమరావతి నిర్మాణం ఊపందుకుంది. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం వదిలి వెళ్లిన లూలు గ్రూప్ సంస్థ మళ్లీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఏపీలో యువతకు ఉద్యోగాల కల్పన కోసం మంత్రి నారా లోకేశ్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నట్లు లోకేశ్ ప్రకటించారు.

**నంబియార్ మృతిపై చంద్రబాబు సంతాపం**

బీపీఎల్ గ్రూప్ చైర్మన్ టీపీ గోపాలన్ నంబియార్ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం తెలియజేశారు. భారతీయ ఎలక్ట్రానిక్స్‌కు మార్గదర్శకుడైన నంబియార్‌ను కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు. తన అద్భుత నాయకత్వంతో బీపీఎల్‌ను అందరి ప్రియమైన బ్రాండ్‌గా మార్చాడన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ఆధ్యాత్మిక పాఠాలు.. మోటివేషనల్ స్పీచ్‌లు.. ఎవరీ జయా కిశోరి?



న్యూఢిల్లీ : ఓవైపు ఆధ్యాత్మిక బోధనలు.. ఇంకోవైపు వ్యక్తిత్వ వికాస స్పీచ్‌లు.. ఆధ్యాత్మిక పథంలో నయా ట్రెండ్ సెట్ చేస్తున్నారు జయా కిశోరి. ఇప్పుడీ పేరు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారింది! ఆధ్యాత్మిక ప్రవచనకర్తగా పేరొందిన ఈమె.. ఇటీవల ఓ విమానాశ్రయంలో రూ. 2 లక్షల విలువైన 'డియోర్' చేతి సంచిని ధరించి విమర్శల పాలయ్యారు. ఇంతకీ ఎవరీ జయా కిశోరి? ఆమె ప్రస్థానాన్ని ఓసారి పరిశీలిస్తే.. ఆధ్యాత్మిక ప్రవచనాలు ఇస్తున్నారంటే.. ఎవరో పెద్ద వయసు ఉన్నవారేమో అనుకుంటుంటాం! కానీ జయా కిశోరి వయసు కేవలం 29 ఏళ్లే. 1995 జులైలో రాజస్థాన్‌లోని సుజన్‌గఢ్‌లో జన్మించారు. తన కుటుంబం మార్గదర్శకత్వంలో ఏడేళ్ల ప్రాయంలోనే ఆధ్యాత్మిక ప్రయాణాన్ని ప్రారంభించారు. భక్తి పాటలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతో లక్షలాది మందిని ఆకర్షించి 'అభినవ మీరాబాయి'గా గుర్తింపు పొందారు. మహాదేవి బిర్లా వరల్డ్ అకాడమీలో విద్యనభ్యసించిన జయా కిశోరి.. తన ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరిస్తూనే కోల్‌కతాలోని శ్రీ శిక్షాయతన్ కళాశాల నుంచి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ పట్టా అందుకున్నారు. చిన్నారుల ప్రదర్శన 'బూగీ వూగీ'లో శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇచ్చారు. దాదాపు 20కి పైగా ఆధ్యాత్మిక ఆల్బమ్స్ ఆలపించారు. శివ స్తోత్ర, సుందర్‌కాండ్, లగన్ తుమ్సే లగా అండ్ ఠాకూర్ జీ కా మేలా వంటి భజనలతో అభిమాన శ్రోతలను సంపాదించుకున్నారు. అన్ని వయసుల వారు కనెక్ట్ అయ్యేలా సందేశాలు ఇవ్వగలగడం జయా కిశోరి ప్రత్యేకత. మనిషి విజయంలో కీలక పాత్ర పోషించే సహనం, స్థిరత్వం, ప్రశాంత చిత్తం వంటి ప్రధాన అంశాల గురించి తరచూ ప్రసంగాల్లో ప్రస్తావిస్తుంటారు. ఆమె ప్రసంగాల్లో ప్రధానంగా నాలుగు అంశాలపై ఫోకస్ ఉంటుంది. శ్రీమద్ భగవద్గీతలోని పాఠాలు, నిజ జీవితంలో సాగే వ్యక్తిగత కథలుబీ కుటుంబ విలువల ప్రాముఖ్యతబీ విభిన్న అనుభవాలు, దృక్కోణాల నుంచి నేర్చుకోవడం వంటి అంశాల ఆధారంగానే బోధిస్తుంటారు. ఆధ్యాత్మికత, స్ఫూర్తిదాయక ప్రయాణంలో జయా కిశోరి ప్రభావవంతమైన కృషికి అనేక అవార్డులు, సత్కారాలు లభించాయి. ఆదర్శ్ యువ ఆధ్యాత్మిక గురు పురస్కారం, సమాజ్ రతన్ అవార్డులు వరించాయి. సంస్కార్ ఛానల్ 'ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు'తో గౌరవించింది. సామాజిక మాధ్యమాల్లో ఆమెకు మంచి ఫాలోయింగ్ ఉంది. భాగవతం, భగవద్గీత, మహాభారతంపై ఆమె ప్రవచనాలకు యూట్యూబ్‌లో చక్కటి ఆదరణ ఉంది. పెద్ద సంఖ్యలో ఫాలోవర్లు ఉండటంతో ఆమె చెప్పే స్ఫూర్తిదాయకమైన మాటలు గంటల్లోనే వైరల్ అవుతుంటాయి.

# ఇరాక్ గడ్డ నుంచి ఇజ్రాయెల్‌పై దాడికి సిద్ధమైన ఇరాన్!

న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఇజ్రాయెల్‌పై మరోసారి దాడికి ఇరాన్ సిద్ధం అవుతున్నట్లు ఓ నివేదిక తెలిపింది. ఇరాక్ గడ్డ నుంచి ఇరాన్ ఈ దాడులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఇజ్రాయెల్ నిఘావర్గాల సమాచారం. నవంబర్ 5న అమెరికా అధ్యక్ష ఎన్నికలు ఉండడంతో అంతకుముందే ఈ దాడులు చోటుచేసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. భారీ సంఖ్యలో డ్రోన్లు, బాలిస్టిక్ మిస్సైళ్లు వినియోగించేందుకు టెహ్రాన్ చూస్తున్నట్లు యాక్సియోస్ రిపోర్టు వెల్లడించింది. ఇరాక్‌లోని ఇరాన్ అనుకూల మిలిటెంట్ల ద్వారా ఈ దాడిని చేపట్టేందుకు ఆ దేశం సిద్ధమవుతున్నట్లు సదరు నివేదిక పేర్కొంది. అందువల్ల ఇజ్రాయెల్ మరోసారి ప్రతీకార చర్యలు చేపట్టకుండా ఉండే అవకాశం ఉంటుందని ఇరాన్ భావిస్తోందట. హమాస్ అధినేత ఇస్మాయెల్ హనీయా, హెజ్‌బొల్లా చీఫ్ సయ్యద్ హసన్ నస్రల్లా, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా నెల క్రితం ఇజ్రాయెల్‌పై భీకరంగా విరుచుకుపడిన



విషయం తెలిసిందే. 200 మిస్సైళ్లతో దేశవ్యాప్తంగా దాడి చేయడంతో ఇజ్రాయెల్ ప్రజలు బంకర్లలో తలదాచుకున్నారు. దీంతో ప్రతీకార చర్యలు తప్పవన్న ఇజ్రాయెల్ .. అన్నట్టుగానే ఇటీవల టెహ్రాన్‌పై దాదాపు 200 యుద్ధవిమానాలతో దాడికి దిగింది. డ్రోన్ ఫ్యాక్టరీలు, బాలిస్టిక్ క్షిపణి తయారీ, ప్రయోగ కేంద్రాలపై దాడి చేసింది.

# రష్యాలోకి ఉత్తర కొరియా బలగాలు.. చైనా మౌనం తగదు : జెలెన్‌స్కీ

న్యూఢిల్లీ : ఉక్రెయిన్‌పై యుద్ధానికి మద్దతుగా ఉత్తరకొరియా రష్యాకు పెద్దమొత్తంలో సైనికులను తరలిస్తున్నట్టు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఉత్తర కొరియా బలగాలు మాస్కోలో చేరడంపై చైనా మౌనం వహించ డాన్ని ప్రశ్నించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఉక్రెయిన్ పైకి ఉత్తర కొరియా బలగాలు ఇంకా దండెత్తలేదు. కానీ, మరికొన్ని రోజుల్లోనే ఆ చర్యలు జరగొచ్చు. ప్రాంతీయ భద్రతా హామీదారుగా ఉన్న చైనా దీనిపై మౌనం వహించడం సమంజసం కాదు. రష్యా కర్మాగారాల్లో ఉ.కొ. ఆయుధాలు, కార్మికులు మాత్రమే కాదు.. మన ఆక్రమిత ప్రాంతాలైన కుర్స్క్‌లోను వారి సైనికులే ఉన్నారు. వారు మాతో పోరాడేందుకు సిద్ధమవుతున్నారు. మాస్కో ఉత్తరకొరియాతో బహిరంగ భాగస్వామ్యం ఉంది. సుమారు 3.5 మిలియన్ ఫిరంగి షెల్స్‌ను రష్యా కొనుగోలు చేసింది' అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు.

# ముద్రగడకు ఇక, 'వారసురాలే'!

అమరావతి :ముద్రగడ పద్మనాభం. సీనియర్ నాయకుడు, కాపు ఉద్యమాన్ని ఒంటిచేత్తో ముందుకు నడిపించిన పేరు కూడా తెచ్చుకున్నారు. ప్రస్తుతం వైసీపీలో ఉన్నప్పటికీ.. ఉన్నారో. లేదో తెలియనంతగా ఆయన వ్యవహరిస్తున్నారు. దీనికి కారణం.. ఆయన అన్యమనస్కంగానే వైసీపీలో చేరారు. పెద్ద ఉత్సాహంగా అయితే.. చేరలేదు. పైగా వైసీపీ అధినేత.. జగన్ పెట్టిన టార్గెట్(పవన్‌ను ఓడించడం) ను కూడా ఆయన పూర్తి చేయలేకపోయారు. దీంతో అధినేత నుంచి కనుచూపు కరువైంది. ఇదిలావుంటే.. అసలు ముద్రగడ ఇష్టాయిష్టంగా అయినా.. వైసీపీ బాట పట్టడానికి కారణం.. ఆయన కుమారుడికి భవిష్యత్తు కోసమే. కానీ, ఇప్పుడు వైసీపీ భవిష్యత్తే అంధకారంలో ఉండడంతో ఆయన కుమారుడు గిరి భవిష్యత్తు ఎక్కడ ఉంటుంది. సో.. ఈ నేపథ్యంలోనే ముద్రగడ మౌనంగా ఉన్నారన్నది ఒక వర్గం చెబుతున్న మాట. మరో వర్గం.. దీనికి భిన్నంగా వాదిస్తోంది. అసలు గిరికి రాజకీయాల్లోకి రావడం ఇష్టం లేదని.. ఏదో తండ్రి మాటకు ఎదురుచెప్పలేక ఆయన వచ్చారని అంటున్నారు. మొత్తంగా.. ముద్రగడ వారసుడి రాజకీయం అయితే.. ప్రస్తుతం తర్జన భర్జనగానే ఉంది. ఇదిలావుంటే.. తండ్రిని ఎదిరించిందన్న పేరు తెచ్చుకున్నప్పటికీ.. ముద్రగడ కుమార్తె.. క్రాంతి, ఆమె భర్తతో కలిసి. జనసేన తీర్థం పుచ్చుకున్నారు. కొన్నాళ్లు ఈ విషయం రగడగా మారిన విషయం తెలిసిందే. ఎన్నికలకు ముందు



తండ్రీకుమార్తెలు కూడా రాజకీయ పోరు సల్పుకున్నారు. అయినా.. క్రాంతి వెనక్కి తగ్గకుండా.. జనసేనలోకి చేరారు. త్వరలోనే ఆమెకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు ఇస్తారని సమాచారం. కుదిరితే.. అంటే.. రాజకీయంగా అవసరాలను బట్టి.. ఆమెకు ఎమ్మెల్సీ ఇచ్చినా ఆశ్చర్యం లేదన్న చర్చ సాగుతోంది. ముందుగా అయితే.. రాష్ట్ర వీరమహిళ విభాగానికి ఆమెను అధ్యక్షురాలిని చేయనున్నట్టు సమాచారం. ఈ రెండు ఖాయమని కూడా చెబుతున్నారు. మరోవైపు కాపుల్లోనూ క్రాంతి విషయంలో వ్యతిరేకత లేకపోవడం గమనార్హం. దీంతో ఎప్పటికైనా.. ముద్రగడ వారసురాలి రాజకీయమే పుంజుకుంటుందన్నది కాపుల మధ్య జరుగుతున్న చర్చగా ఉంది.

# బీఆర్ఎస్ మాజీ మంత్రి అరెస్ట్?



హైదరాబాద్ : బీఆర్ఎస్ మాజీ మంత్రి శ్రీనివాస్గౌడ్ చిక్కుల్లో పడ్డారు. ఇప్పటికే శ్రీనివాస్గౌడ్ తమ్ముడు అరెస్ట్ కాగా తాజాగా ఆయంపైన కేసు నమోదు అయింది. ఇప్పుడు శ్రీనివాస్ గౌడ్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. విధుల్లో ఉన్న పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో శ్రీనివాస్గౌడ్పై అధికారులు కేసు పెట్టారు. ఇటీవల బీఆర్ఎస్ కార్యకర్తపై వన్టౌన్ సీఐ దౌర్జన్యం చేసినట్లు మాజీ మంత్రి కేటీఆర్ సీరియస్ అయిన సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడని బీఆర్ఎస్ కార్యకర్తను రబ్బరు బెల్టుతో సీఐ కొట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో సీఐ తీరును వ్యతిరేకిస్తూ పీఎస్ ముందు శ్రీనివాస్గౌడ్ ఆందోళనకు దిగారు. ఆ సమయంలోనే పోలీసుల తీరుపై శ్రీనివాస్గౌడ్ వ్యాఖ్యలు చేశారు. పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అధికారులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

**ఇటీవల కేటీఆర్....**

ఇటీవల మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డికి వ్యతికేకంగా పోస్టులు పెడుతున్నాడని ఓ యువకుడిని జైల్లో వేసి పోలీసులు కొట్టడాన్ని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేటీఆర్ మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలు కోసం వాట్సాప్ లో ప్రశ్నించినందుకు భాస్కర్ ముదిరాజ్ అనే వ్యక్తిని మహబూబ్ నగర్ సీఐ అప్పయ్య బెల్ట్‌తో కొట్టిన ఘటనపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితుడు భాస్కర్ కు ఫోన్ చేసిన జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నించే వ్యక్తులను కొట్టే హక్కు పోలీసులకు ఎక్కడిదని కేటీఆర్ ప్రశ్నించారు.

**బెదిరింపులకు భయపడేది లేదు..**

రేవంత్ రెడ్డి లాంటి హౌలా వ్యక్తుల బెదిరింపులకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. దాడికి పాల్పడిన సీఐపై న్యాయపరంగా పోరాటం చేయటంతో పాటు బీసీ కమిషన్, హ్యూమన్ రైట్స్ కమిషన్ కు కూడా వెళ్తామన్నారు. అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ మొత్తం భాస్కర్ కు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేయాల్సింది పోయి అడిగిన వారిని ఇలా పోలీసులతో కొట్టించటం దుర్మార్గమైన చర్య అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు.

# కొడుకుపై ప్రేమతో జీవితాలు త్యాగం

అమరావతి : రెండ్రోజుల క్రితం పురుగుల మందు తాగిన జీడీనెల్లూరుకు చెందిన నాగరాజులరెడ్డి, జయంతి, సునీత శనివారానికి మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే ఘటనలో ఇదే కుటుంబానికి చెందిన దినేష్(22) ఆదివారం మరణించారు. దీంతో మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లోని నలుగురు సభ్యులు పురుగుల మందు తాగగా, రాత్రి నాగరాజులరెడ్డి, శనివారం మధ్యాహ్నం జయంతి, రాత్రి సునీత, ఆదివారం సాయంత్రం దినేష్ మృత్యువాడ పడటం గ్రామస్థులను తీవ్రంగా కలచివేసింది. ఆదివారం చిత్తూరు ప్రభుత్వాసుపత్రిలో ముగ్గురి మృతదేహాలకు శవపరీక్షల అనంతరం మధ్యాహ్నం గ్రామానికి తీసుకొచ్చారు. తరలివచ్చిన బంధువుల అశ్రునయనాల నడుమ.. సాయంత్రం ముగ్గురి అంత్యక్రియలు ముగించి ఇంటికి వస్తున్నారు. ఈ సమయంలో వేలూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దినేష్ కూడా మృతి చెందినట్లు సమాచారం అందడంతో బంధుమిత్రులు హతాశులయ్యారు. వేలూరు నుంచి సోమవారం ఉదయం చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి దినేష్ మృతదేహాన్ని తీసుకొచ్చి.. ఆపై పరీక్షల అనంతరం గ్రామానికి తీసుకురానున్నట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు.

**అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు**

గతంలో జీడీనెల్లూరులో దుకాణం నిర్వహిస్తూ మండల వ్యాప్తంగా అందరితో కలివిడిగా ఉన్న నాగరాజులరెడ్డి, భార్య, కుమార్తె మృతదేహాలు చేసేందుకు గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి నివాళులర్పించారు. ఆపై మూడు మృతదేహాలకు ఒకేసారి అంత్యక్రియంలు నిర్వహించారు. కుటుంబంలో చనిపోయిన తండ్రి, తల్లి, అక్కకు.. అన్న కుమారుడు మౌనీష్ తలకొరివి పెట్టాడు.

**కొడుకుపై అవ్యాజ ప్రేమ..**

డిగ్రీ చదివిని కుమారుడు దినేష్ బెట్టింగ్ వ్యసనానికి బానిస



కావడంతో కుటుంబం మొత్తం బలైంది. తండ్రి అనారోగ్యం కారణంగా చేస్తున్న చిన్నపాటి వ్యాపారం, ప్రైవేటు ఉద్యోగం ఆపివేసి, ఇంటి స్థలాన్ని అమ్మేసి ఆ నగదుతో వ్యాపారం లేదా వ్యసనాలకు దినేష్ లోనవకుండా ఉంటే ఆ కుటుంబం పరిస్థితి మరోలాఉండేది. ఆ యువకుడు ఆన్‌లైన్, ఐపీఎల్ బెట్టింగ్‌లో విచ్చలవిడిగా పాల్గొని ఉన్న నగదు పోగొట్టుకోవడంతో పాటు రూ. లక్షల్లో అప్పు చేశాడు. కుమారుడిపై విపరీతమైన ప్రేమ ఉన్న తండ్రి.. అతడు చేసిన అప్పులకు తాళలేక.. విధిలేని పరిస్థితుల్లో కుటుంబీకులు అందరూ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం గ్రామస్థులను కలచివేసింది.

**అనుమానాస్పద స్థితిలో గురుకుల ఉపాధ్యాయుడి మృతి**

గురుకుల పాఠశాలలో తాను నివసిస్తున్న గృహంలోనే ఓ ఉపాధ్యాయుడి మృతదేహం కుళ్లిన స్థితిలో లభించింది. ఈ ఘటన స్థానిక గురుకుల పాఠశాలలో ఆదివారం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు.. నంద్యాల జిల్లా నందికొట్కూరు ఆర్‌సీనగర్‌కు చెందిన ఏసెఫ్ (53) గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. పాఠశాలకు ఈ నెల 2 నుంచి దసరా సెలవులు ప్రకటించారు. అదే రోజు సాయంత్రం అనారోగ్యంతో ఏసెఫ్ స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో ప్రథమ చికిత్స తీసుకున్నారు.

# Ajit Pawar Responds To BJP's Demand For Nawab Malik's Removal

Amid opposition from ally BJP to fielding Nawab Malik from the Mankhurd-Shivaji Nagar constituency in Mumbai, NCP chief Ajit Pawar on Friday said that people will get a clear picture about his party's candidate by November 4.The Maharashtra Deputy Chief Minister is on a tour to 59 villages in Baramati ahead of assembly polls. On asking about the controversy around Nawab Malik, he said, "On the 4th, we will get a clear picture of who will be a candidate or not and from which party. We will get a complete picture by the evening of the 4th."He also spoke about the Dhangar reservation issue while assuring people that the Mahayuti's popular scheme "ladki bahini" scheme will continue.Pawar highlighted the government's dedication to supporting the Dhangar community, which has long sought reservation benefits. Currently listed under the Nomadic Tribes (NT) or Bhatakya Vimukta category, the community presently holds a reservation of 3.5 percent.He also discussed various welfare schemes for the Muslim and Dhangar communities, including the Pandit Deendayal Upadhyay Swayam Yojana, which aims to uplift nomadic tribes, and the PM-Kisan Samman Nidhi, offering financial assistance to farmers.Pawar has emphasized the government's focus on social welfare, economic development, and inclusive growth. With the Maharashtra Legislative Assembly elections set for November 20 and results expected on November 23, Baramati is witnessing a family rivalry between Pawar family members once again, as Ajit Pawar's nephew, Yugendra Pawar, contests on behalf of the Sharad Pawar faction of the NCP.On the other hand, the BJP has opposed



Nawab Malik's candidature and openly said that the party will not campaign for the NCP candidate. "We have already clarified our position. We will not campaign for him at any cost," Fadnavis told reporters on Thursday.

# Annadanam - 44 lakh per day



TTD SV Annaprasadam Trust has launched a one-day donation scheme to provide delicious and hygienic Annaprasadam to lakhs of devotees visiting Tirumala for Srivari Darshan.These are the rules and regulations to donate to the TTD for the free Anna Prasadam Scheme

* The donor should contribute Rs.44lakh towards One day full Annaprasadam
* Similarly, donors can contribute to Rs.10 lakhs for morning breakfast, Rs.17 lakhs for the lunch and Rs.17 lakhs towards the dinner.
* The donor's name will be displayed in the Vengamamba Annaprasadam complex on the day and the donors shall also gets an opportunity to serve Annaprasadam for one day of their choice.

TTD is distibuting Annaprasadam at Tirumala and Tirupati for the multitude of devotees.

At Tirumala, apart from Matrusri Tarigonda Vengamamba Annaprasadam Complex (MTVAC), TTD serves Annaprasadam in Compartments of Vaikuntham Q Complex-1, 2, Outer Quelines, PAC-4 (Old Annaprasadam), PAC-2.TTD also distributes Annaprasadam at the Food counters in Tirumala besides Elderly and Disabled persons Waiting Complex, Rs.300/- Special Entrance Darshan Complex. While also provides beverages and distributes milk for children.At Tirupati Annaprasadam is being distributed at Sri Govindaraja Swamy Temple, Srinivasam, Vishnunivasam Complexes, Ruia Hospital,SVIMS, SV Maternity Hospital, BIRRDS, SV Ayurvedic Hospital,Annaprasadam building in Tiruchanoor.At present on an average Annaprasadam (including beverages and milk) is being served to around 2.5lakh in both Tirupati and Tirumala by TTD.

# "I was offered Rs 25 crore to vote in favour of UPA-1 govt in 2008" - Sebastian Paul



Ernakulam: Former MP of Ernakulam Sebastian Paul has made a shocking revelation where he said that he was offered Rs 25 crores to vote in favour of the Manmohan Singh-led UPA government in the no-confidence motion in 2008 after the Left front withdrew support to the government in protest against the Indo-US nuclear deal.The startling revelation was made in an article authored by Sebastian Paul in 'Samakalika Malayalam'.Sebastian Paul was a Left independent MP in UPA-1 from 2004 to 2009. Mr Paul in his article said that two persons had come to his residence (No 20, Rajendra Prasad Road) in Delhi while he was alone at his residence. One of them claimed that they are the emissaries of Congress leader Pranab Mukherjee."As an independent MP, the party whip or expulsion under the Anti-defection act did not apply for me. They approached to me to give a surprise for the CPI(M) as I was an independent MP who supported them from outside. They offered me Rs 25 crore if I voted in the government's favour", said Paul in the weekly that will hit the stands today."Vayalar Ravi who knew me from my college student in Maharajas college told me that my name was stuck off from the list of MPs identified by Mukherjee who could vote against the motion. Among the 5 independent MPs i commanded the higher 'value' as I was a CPM independent MP and that was the reason why the net was cast on me", wrote Sebastian Paul in the article.Mr Paul said that he did not fall for the offer as the money was unbelievable high and hence made him doubt regarding the authenticity of the offer. The incident also reminded him of the sting operation by a television channel a few years ago in which 11 MPs were caught accepting bribes for asking questions in the parliament.Mr Paul says that he remembered the 2008 incident when news emerged recently that NCP's Thomas K Thomas, an ally of the ruling LDF, offered Rs 50 crores each to two LDF MLAs - Antony Raju and Kovur Kunhumon to join the NCP Ajith Pawar faction, an ally of the BJP.

# Gang-raped newlywed bride after brutally assaulting groom; eight persons arrested

KOLKATA: In a shocking incident, 8 persons were arrested for gang-raping a newlywed bride in West Bengal. The 19-year-old woman was subjected to cruelty on a railway track near Kanchrapara Railway Station in Bengal.The accused committed the crime after beating up the woman's husband.According to the police, the couple got married despite opposition from their families. The newlywed couple then decided to spend the night at the railway station. However, both of them were kicked out of the railway station by the officials for not having platform tickets.



Following this, both were walking through the railway overbridge at around 4 am when local youths stopped them. The youths then dragged the woman to the bushes near the railway track and gang-raped her after brutally assaulting her husband.The accused fled the spot after the woman fell unconscious. Both the woman and her husband were later rushed to the hospital by the locals. The Kalyani police registered a case on the complaint of the woman. Four accused were arrested within two hours of registering the case. The remaining four were also arrested very soon. The accused produced in court were sent to police custody for 14 days. The identification parade of the accused will be held on November 4, and further investigation is progressing, police said.

# 'Onion Bomb' Explosion Kills Man In Andhra's Eluru, Body Blown Into Pieces; Six Injured

Onion Bomb Blast: A man died in Andhra Pradesh's Eluru town on Thursday after a sudden explosion in the firecrackers being ferried by him on a two-wheeler, the police said.The deceased was accompanied by a pillion rider.According to police, a bag containing "onion bombs", among other firecrackers, brought for Diwali celebrations fell on the ground after the motorbike hit a pothole on the road near Ganganamma temple. An "onion bomb" is a high-decibel firecracker commonly used during Diwali. The firecrackers exploded after hitting the ground, the police said citing preliminary findings.The impact of the explosion was so massive that the rider's body got blown into pieces, officials informed. The deceased has been identified as one Sudhakar. Six people, including the pillion rider and some bystanders, were injured in the incident and were subsequently admitted to Eluru government hospital.A purported CCTV footage of the incident was shared by a user on social media platform X (formerly known as Twitter). Jagran English could neither verify the veracity of the video independently and nor does it endorse the message



posted alongside the clip.The condition of two of the injured persons was reported to be critical. A case has been registered by the police and an investigation has been launched into the incident.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ స్పోర్ట్స్






రాయల్ సినిమా

# విరాట్‌కు కెప్టెన్సీ ఇవ్వడం లేదా? స్పందించిన ఆర్సీబీ డైరెక్టర్



స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు భారీ మొత్తం వెచ్చించి మరీ రిటైన్ చేసుకుంది. గత సీజన్ వరకు కెప్టెన్‌గా ఉన్న డుప్లెసిస్‌ను తీసుకోలేదు. విరాట్‌తోపాటు రజత్ పటీదార్, యశ్ దయాళ్‌ను అట్టిపెట్టుకుంది. కోహ్లీకి అత్యధికంగా రూ. 21 కోట్లను వెచ్చించింది. ఐపీఎల్‌లో రూ. 20 కోట్ల మార్క్‌ను తాకిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. విరాట్‌కే మళ్లీ సారథ్య బాధ్యతలు అప్పగిస్తారనే ఊహాగానాలు వచ్చాయి. రిటెన్షన్ సందర్భంగా ప్రకటిస్తారనే అంతా భావించారు. కానీ, ఆర్సీబీ మాత్రం ఏ నిర్ణయం వెలువరించలేదు. ఆ ఊహాగానాలను కొట్టిపడేస్తూ ఫ్రాంచైజీ డైరెక్టర్ మో బొబాట్ స్పందించారు. కేవలం మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్‌ను రిలీజ్ చేయడం గురించే చర్చించామని.. కొత్త సారథిగా ఇంకా ఎవరినీ అనుకోలేదని వెల్లడించారు. "ఆర్సీబీ సారథ్యం గురించి ప్రతిఒక్కరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాంటివారిని కాస్త నిరుత్సాహానికి గురి చేశా. అందుకోసం క్షమాపణలు చెబుతున్నాం. కెప్టెన్సీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. విరాట్‌కు అప్పగిస్తామనే వార్తలు వస్తున్నాయి. కానీ, ఆ ఆప్షన్‌ను అంతా ఓపెన్‌గా ఉంచాం. ఫాఫ్‌ను రిటైన్ చేసుకోకూడదనే దానిపైనే నిర్ణయానికొచ్చాం. గతేడాది వరకు అతడు అద్భుతంగా జట్టును నడిపించాడు. మెగా వేలం తర్వాతే కెప్టెన్సీపై ఓ నిర్ణయానికొస్తాం" అని తెలిపారు. మెగా వేలం నవంబర్ మూడో వారంలో జరిగే అవకాశం ఉంది.

**యశ్‌ను రిటైన్ చేసుకోవడంపై కోచ్**

"విరాట్ కోహ్లీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్. యువ బౌలర్ యశ్ దయాళ్‌ను అట్టిపెట్టుకోవడం బాగుంది. అద్భుతమైన టాలెంట్ కలిగిన క్రికెటర్. ఎడమచేతివాటం బౌలర్ అయిన యశ్ బంతిని రెండువైపులా స్వింగ్ చేయగలడు. తప్పకుండా మా బౌలింగ్ ఎటాక్‌కు ప్రధాన ఆయుధంగా మారతాడు. రజిత్ పటీదార్ కూడా మాకు కీలక ప్లేయరే. వచ్చే సీజన్‌లో అతడు మరింత మెరుగైన ఆటతీరును ప్రదర్శిస్తాడని భావిస్తున్నాం" అని ఆర్సీబీ ప్రధాన కోచ్ ఆండీ ఫ్లవర్ వెల్లడించాడు.

**అరుదైన గౌరవంగా భావిస్తున్నా: కోహ్లీ**

"ఆర్సీబీ మళ్లీ నన్ను రిటైన్ చేసుకోవడం సంతోషంగా ఉంది. వచ్చే సీజన్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ మూడేళ్ల సైకిల్‌తో ఒకే జట్టుకు 20 ఏళ్లు ప్రాతినిధ్యం అవకాశం అరుదైన గౌరవంగా భావిస్తున్నా. ఈలోగా ఒక్కసారైనా కప్‌ను సాధించాలనేదే మా లక్ష్యం. మద్దుతుగా నిలుస్తున్న అభిమానులకు ధన్యవాదాలు" అని కోహ్లీ వెల్లడించాడు.

# కేఎల్ రాహుల్ రిలీజ్.. సంజీవ్ గొయెంకాపై భారీగా ట్రోలింగ్



ఐపీఎల్ 2025లో రిటెన్షన్ జాబితాలో చోటుదక్కని పెద్ద స్టార్ కేఎల్ రాహుల్ ఒక్కడే. లఖనవూ సూపర్ జెయింట్స్ యాజమాన్యం నిర్ణయంపై ఇప్పుడు భారీగా ట్రోలింగ్ మొదలైంది. ఆ జట్టు నికోలస్ పూరన్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, మొహసిన్ ఖాన్ వంటివారిని జట్టులో కొనసాగించింది. ఐపీఎల్ రిటెన్షన్లకు ముందు ఎల్ఎస్‌జీ యజమాని సంజీవ్ గొయెంకా మాట్లాడుతూ.. "ఆటగాళ్ల ఎంపికలో మేము ఒక్కటే విషయాన్ని పరిగణనలోకి తీసుకొన్నాం. గెలవాలన్న లక్ష్యంతో ఉన్నవారినే ఎంపిక చేశాం. వ్యక్తిగత లక్ష్యాలకు దూరంగా జట్టు విజయం కోసం శ్రమించేవారికే ప్రాధాన్యమిచ్చాం. మా తొలి రిటెన్షన్ నిర్ణయం కేవలం రెండు నిమిషాల్లోనే తీసుకొన్నాం. మేము అన్‌క్యాప్డ్ ప్లేయర్లు మొహసిన్ ఖాన్, ఆయుష్ బదోనిని కూడా కొనసాగించాము. ఈ మొత్తం ప్రాసెస్‌ను జహీర్‌ఖాన్, జస్టిన్‌లాంగర్, సీఈవో, అనలిస్ట్ కలిసి పర్యవేక్షించారు. గత సీజన్‌లోని ముగ్గురు భారతీయ బౌలర్లు మాకు అవసరం. పూరన్ ఎంపికలో రెండో ఆలోచనకు తావులేదు. ఇక 6, 7 స్థానాల్లో ఆయుష్ మాకు బాగా ఉపయోగపడ్డాడు" అని పేర్కొన్నారు. 'వ్యక్తిగత లక్ష్యాలు' అంటూ సంజీవ్ చేసిన వ్యాఖ్యలపై నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇది కేఎల్ రాహుల్‌ను ఉద్దేశించి చేసినవే అని అభిప్రాయపడుతున్నారు. ఈ వ్యాఖ్యలపై భారత మాజీ ఆటగాడు దొడ్డా గణేష్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేశాడు. "ఇదొక వెర్రిమాట" అని అభివర్ణించాడు. "కేఎల్ రాహుల్ నిస్వార్థంగా జట్టు కోసం ఆడే ఆటగాడు. అతడిని మాత్రం వదిలేశారు" అని మరో యూజర్ పేర్కొన్నారు. ఇలా పలువురు నెటిజన్లు గొయోంకా వ్యాఖ్యలను తప్పు పడుతున్నారు. గత ఐపీఎల్‌లో హైదరాబాద్‌తో మ్యాచ్ అనంతరం సంజీవ్–కేఎల్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. అది కాస్తా లైవ్‌లో ప్రసారమైంది. ఆ తర్వాత ఇది వైరల్ కావడంతో చాలామంది గొయెంకా తీరును తప్పుపట్టారు. కెప్టెన్‌తో మైదానంలో వాదనకు దిగడం సరికాదని పేర్కొన్నారు. ఆ తర్వాత గొయెంకా కూడా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

# సూపర్ హిట్ మూవీ పార్ట్ 2 డేట్ ఫిక్స్




మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో 'లూసీఫర్' చిత్రం ఎంతటి భారీ విజయాన్నిసొంతం చేసుకుందో తెల్సిందే. లూసీఫర్‌ను తెలుగులో మెగాస్టార్ చిరంజీవి 'గాడ్ పాదర్' గా రీమేక్ చేయడం జరిగింది. తెలుగు లోనూ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ దక్కింది. లూసీఫర్ సినిమాకు సీక్వెల్ రూపొందిస్తున్నట్లు ఇటీవల మేకర్స్ ప్రకటించారు. తాజాగా దీపావళి సందర్భంగా సూపర్ స్టార్ మోహన్ లాల్ నుంచి రిలీజ్ డేట్ పై అధికారిక ప్రకటన వచ్చింది. లూసీఫర్ రిలీజ్ డేట్ విషయంలో ఫ్యాన్స్ లో ఉన్న గందరగోళంకు ఫుల్ స్టాప్ పెడుతూ అధికారిక ప్రకటన చేయడం జరిగింది. లూసీఫర్ ఫ్రాంచైజీలో రాబోతున్న లూసీఫర్ 2 ను 2025, మార్చి 27న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. లూసీఫర్ పార్ట్ 2 ను 'ఎంపురాన్' అనే టైటిల్ తో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. మొదటి పార్ట్ తో సంబంధం లేకుండా పార్ట్ 2 ఉంటుందనే వార్తలు వస్తున్నాయి. పాత్రలు కొన్ని రిపీట్ అయినా పూర్తిగా కొత్త కథతో లూసీఫర్ 2 ఉంటుందనే వార్తలు గత కొన్ని రోజులుగా మలయాళ మీడియా వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అది నిజమే అన్నట్లుగా పార్ట్ 2 కి ఎంపురాన్ అనే టైటిల్ ను ఖరారు చేయడం ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు తెర తీసినట్లు అయింది. లూసీఫర్ 2 ను మలయాళంతో పాటు ఇతర భాషల్లోనూ డబ్ చేసి విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. మొదటి పార్ట్ ను కేవలం మలయాళంలో మాత్రమే విడుదల చేసి ఇతర భాషల్లో రీమేక్ చేయడం జరిగింది. తెలుగు లో చిరంజీవి చేసిన రీమేక్ కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కినా వసూళ్ల విషయంలో నిరాశే మిగిలింది. అందుకు కారణం చాలా మంది లూసీఫర్ ను ఓటీటీ లేదా ఇతర మార్గాల ద్వారా చూశారు. అందుకే గాడ్ ఫాదర్ సినిమాను ఎక్కువ మంది చూడలేదు అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేశారు. కనుక లూసీఫర్ 2 ను తెలుగు లో రీమేక్ చేసే విషయంలో మేకర్స్ కి ఆసక్తి లేదని సమాచారం అందుతోంది. మోహన్ లాల్ కి తెలుగు లో మంచి క్రేజ్ ఉంది. కనుక ఆయన పేరుతో సినిమాను భారీ ఎత్తున రిలీజ్ చేస్తే తప్పకుండా మంచి వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే లూసీఫర్ సినిమాను తెలుగు లో భారీ ఎత్తున విడుదల చేయాలని భావిస్తున్నారట. మోహన్ లాల్ తో పాటు ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ సైతం కీలక పాత్రలో నటిస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్ లో భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్స్ ఎవరు, ఇతర ముఖ్య పాత్రల్లో ఎవరు నటిస్తున్నారు అనే విషయం తెలియాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే.

# సంక్రాంతికే వెంకీ మామ.. నవ్వుల టపాసులు పక్కా!



టాలీవుడ్ సీనియర్ విక్టరీ వెంకటేష్.. ప్రస్తుతం అనిల్ రావిపూడి డైరెక్షన్ లో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై స్టార్ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్నారు. మూవీ షూటింగ్ చివరి దశలో ఉండగా.. అదే సమయంలో డబ్బింగ్ వర్క్ ను పూర్తి చేస్తున్నారు. ఆ విషయాన్ని రీసెంట్ గా మేకర్స్ తో పాటు వెంకటేష్ సోషల్ మీడియాలో వెల్లడించారు. అదే సమయంలో సంక్రాంతికే కలుద్దామంటూ వెంకీ పోస్ట్ చేశారు. దీంతో పొంగల్ కే Venky Anil3 మూవీ రిలీజ్ అవుతుందని అంతా ఫిక్స్ అయిపోయారు. ఇక దీపావళి కానుకగా మేకర్స్ నిన్న స్పెషల్ అప్డేట్ ఇచ్చారు. నేడు టైటిల్ తో పాటు ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని తెలిపారు. చెప్పినట్లుగానే శుక్రవారం ఉదయం రిలీజ్ చేశారు. ఎప్పటి నుంచో అంతా అనుకుంటున్నట్లు గానే.. సంక్రాంతికి వస్తున్నాం టైటిల్ ను ఫిక్స్ చేసినట్లు తెలిపారు. "ఫన్, థ్రిల్, ప్యూర్ ఎంటర్టైన్మెంట్ మీకోసం వేచి ఉంది.. వెంకటేష్, అనిల్ రావిపూడి మరోసారి సంక్రాంతి సీజన్ లో వెలుగులు నింపడానికి సిద్ధంగా ఉన్నారు. సంక్రాంతికి వస్తున్నాం అనే టైటిల్ ను ఫిక్స్ చేశాం. ఈసారి నవ్వుల టపాసులు సంక్రాంతికి కూడా పేలుద్దాం" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పొంగల్ కే సినిమా రిలీజ్ అవుతుందని క్లారిటీ ఇచ్చారు. అదే సమయంలో సంక్రాంతి వస్తున్నాం మూవీ ఫస్ట్ లుక్ కూడా రివీల్ చేశారు. అందులో వెంకటేష్ తో పాటు ఐశ్వర్య, మీనాక్షి కూడా కనిపిస్తున్నారు. లుంగీ ధరించిన వెంకటేష్, చేతిలో గన్ పట్టుకుని సీరియస్ గా కనిపిస్తున్నారు. ఐశ్వర్య చీరలో సంప్రదాయంగా ఉండగా.. మీనాక్షి మోడ్రన్ అవుట్ ఫిట్ లో కనిపిస్తున్నారు. బ్యాక్ గ్రౌండ్ లో ముఖ్యమైన డేట్స్, వార్తాపత్రికల క్లిప్పింగ్స్ తో ఉన్న క్రైమ్ బోర్డు సినిమాపై ఆసక్తి పెంచుతోంది. వెంకటేష్ ట్రెడిషనల్ అండ్ స్టైలిష్ గా కనిపిస్తున్న తీరు.. హైలెట్ గా నిలుస్తోంది. టైటిల్ ను డిజైన్ చేసిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. సంక్రాంతి పండుగ ఇంపార్టెన్స్ ను తెలియజేసేలా రంగోలి, స్టోరీకి తగ్గట్లు తుపాకీ ఉన్నాయి. అనిల్ రావిపూడి మార్క్ ను క్లియర్ గా కనిపిస్తుందని చెప్పాలి. మొత్తానికి ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ ప్రియుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. మూవీపై భారీ అంచనాలు పెంచుతోంది. మరి సంక్రాంతికి వస్తున్నాం మూవీ.. పొంగల్ కు సందడి చేసి ఎలాంటి విజయం అందుకుంటుందో వేచి చూడాలి.

# పొట్టి నిక్కరులో కీర్తి.. స్టన్నింగ్ గ్లామర్



సౌత్ స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్ సోషల్ మీడియాలో ఈమధ్య తన గ్లామర్ తో ఊహించని షాక్ ఇస్తోంది. ఫెరారీ వరల్డ్ యాసిలాండ్‌లో రోలర్ కోస్టర్ రైడ్‌ను ఆనందిస్తూ కనిపించారు. ఈ ఫోటోలో కీర్తి, గ్రీన్ షర్ట్, వైట్ షార్ట్ లో స్టైలిష్‌గా నిలబడి, కూల్ సన్‌గ్లాసెస్, బేస్‌బాల్ క్యాప్‌తో మరింత ఆకర్షణీయంగా కనిపించారు. ఆమె ఎంతో ఆనందంతో ఫ్యాన్స్‌తో ఈ లుక్ ని షేర్ చేసుకున్నారు.. "ఒక రోలర్ కోస్టర్ రైడ్ ఎలా ఉంటుందో ఇదే చూడండి!" అంటూ క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ ఫోటో నెట్‌జన్లను ఆకట్టుకుంది. ఇందులో ఆమె వేసుకున్న గ్రీన్ జాకెట్, తెలుపు షార్ట్, మరియు రంగులైన షూస్ ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కాంబినేషన్ ఆమె మోడర్న్ యూత్ స్టైల్స్‌కు ప్రతీకగా నిలిచింది. ఇక బాలీవుడ్ కు వెళ్లిన అనంతరం కీర్తి గ్లామర్ విషయంలో సరికొత్తగా కనిపిస్తోందని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. కీర్తి సురేష్ ప్రస్తుతం దక్షిణాది సినిమాలే కాకుండా, బాలీవుడ్ వైపు కూడా అడుగులు వేస్తూ తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరుచుకుంటున్నారు. ఆమె చేతిలో ప్రస్తుతం తమిళంలో మూడు సినిమాలు, హిందీలో ఒక సినిమా చేస్తోంది. తమిళంలో విజయ్ నటించిన తెరికి సినిమాను హిందీలో రీమేక్ చేస్తూ, కీర్తిని కథానాయకిగా తీసుకున్నారు. కీర్తి సురేష్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో పెద్ద సంఖ్యలో ఫాలోవర్స్ ఉన్నారు. ఆమె ఫోటోలు ఎప్పటికప్పుడు అభిమానులను కట్టిపడేసే విధంగా ఉంటాయి. ఈ మధ్యకాలంలో ఫిట్‌నెస్, స్టైల్ మీద మరింత దృష్టి పెట్టిన కీర్తి, తన లుక్స్‌తో అందరినీ ఆకట్టుకుంటున్నారు. ఇటీవలే ఆమె జిమ్ లో వర్కౌట్ ఫోటోలు కూడా పోస్ట్ చేయడం ద్వారా ఫిట్‌నెస్‌పై తన పట్టుదలను చాటారు. ఈ ఫోటో ద్వారా కీర్తి సురేష్ తన జీవితం నుండి చిన్న చిన్న సంతోషాలను పంచుకుంటూ తన అభిమానులతో కూడా అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు.

# 'అమరన్' మూవీ రివ్యూ

**కథ:** ముకుంద్ వరదరాజన్ (శివ కార్తికేయన్)కు చిన్నతనం నుంచే సైన్యంలో చేరాలని ఆశ. కానీ తన తల్లికి అది ఇష్టం ఉండదు. కాలేజీ రోజుల్లో ముకుంద్.. మలయాళీ అమ్మాయి అయిన ఇందు (సాయిపల్లవి)తో ప్రేమలో పడతారు. తన లక్ష్యానికి కూడా ఆమె మద్దతుగా నిలుస్తుంది. అనుకున్నట్లే ముకుంద్ సైన్యంలో ఆఫీసర్ అవుతాడు. ఐతే మంతం.. ప్రాంతం వేరు కావడం.. పైగా ఒక ఆర్మీ ఆఫీసర్ కు తమ అమ్మాయిని ఇవ్వడం ఇష్టం లేక ఇందు కుటుంబం ముకుంద్ తో ఇందు పెళ్లికి అంగీకరించదు. మరి సైన్యంలో ముకుంద్ తన బాధ్యతలను ఎలా నిర్వర్తించాడు.. అంచెలంచెలుగా ఎలా ఎదిగాడు.. మరోవైపు ఇందు కుటుంబాన్ని మెప్పించి తననెలా పెళ్లి చేసుకున్నాడు.. తన ప్రయాణం ఎలా సాగింది.. అన్నది మిగతా కథ.

**కథనం–విశ్లేషణ:** ఆర్మీ ఆఫీసర్ల జీవితాలను వెండితెరపై అద్భుతంగా ఆవిష్కరిస్తారని బాలీవుడ్ దర్శకులకు మంచి పేరుంది. అక్కడ పదుల సంఖ్యలో ఈ తరహా సినిమాలు వచ్చాయి. ఐతే ఇప్పుడు సౌత్ దర్శకులు కూడా ఈ కథలను బాగా డీల్ చేస్తున్నారు. తమిళ డైరెక్టర్ విష్ణువర్ధన్ హిందీలో 'షేర్ షా' సినిమా తీసి మెప్పించాడు. తెలుగులో శశి కిరణ్ తిక్క–అడివి శేష్ జోడీ 'మేజర్'తో మంచి మార్కులు వేయించుకుంది. ఈ తరహా సినిమాల్లో కథలన్నీ కూడా కొంచెం అటు ఇటుగా ఒకేలా అనిపిస్తాయి. కథ పరంగా సర్ప్రైజులు పెద్దగా కనిపించవు. ఓవైపు ఆర్మీ ఆఫీసర్ల కుటుంబం–లవ్ లైఫ్ చూపించి.. మరోవైపు ఆర్మీలో సాహసాల నేపథ్యంలో కథను నడిపించి.. చివరగా ఒక ఎమోషనల్ క్లైమాక్స్‌తో ప్రేక్షకులను కదిలించే ప్రయత్నం చేస్తారు. అందులోనూ అమర వీరుల గురించి వాస్తవ కథలను తెరపై ప్రెజెంట్ చేసినపుడు ప్రేక్షకులను ఆశ్చర్యపరచడానికి ఏమీ ఉండదు. సినిమాలు ఒక ఫార్మాట్లో సాగిపోతాయి. కథలో కొత్తదనం చూపించడం ఇంకా కష్టమవుతుంది. ఇలాంటి కథల్లో ప్రధాన పాత్రలతో ఎమోషనల్ కనెక్ట్ ఏర్పడేలా చేయడం.. భావోద్వేగాలను సరిగా పండించడంలోనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో 'అమరన్' కూడా షేర్ షా.. మేజర్ చిత్రాల బాటలోనే సాగుతుంది. తెలిసిన విషయాలే చూస్తున్నట్లు అనిపించినా.. కథ మొత్తం అంచనాలకు తగ్గట్లే సాగినా.. భావోద్వేగాలు సరిగా పండడం.. ప్రధాన పాత్రలను ప్రేక్షకులతో బాగా కనెక్ట్ చేయగలగడంతో 'అమరన్' ప్రేక్షకులను మెప్పించగలిగింది. కానీ ఈ తరహా సినిమాలు చాలా రావడం వల్ల ఇది కొత్తగా అయితే అనిపించదు.

2014లో కశ్మీర్లో ఉగ్రవాదులకు చిక్కిన పౌరులను విడిపించే ఆపరేషన్లో అమరుడైన మేజర్ ముకుంద్ వరదరాజన్ బయోపిక్.. అమరన్. తన జీవిత విశేషాల మీద ఇంటర్నెట్లో కావాల్సినంత సమాచారం ఉంది. ఐతే అందరికీ తెలిసిన సమాచారాన్నే తీసుకున్నప్పటికీ.. ఆ విషయాలను తెరపై ఎఫెక్టివ్ గా ప్రెజెంట్ చేశాడు దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి. సాధారణంగా ఆర్మీ ఆఫీసర్ల కథల్లో వాళ్లు చేపట్టే ఆపరేషన్లు.. చేసే సాహసాల మీదే ఎక్కువ ఫోకస్ ఉంటుంది. అవే హైలైట్ అవుతాయి కూడా. కానీ 'అమరన్'లో దాన్ని మించి హీరో లవ్.. ఫ్యామిలీ లైఫ్ మీద ఎక్కువ దృష్టిపెట్టాడు దర్శకుడు. ఇది కూడా వేరే సినిమాల్లో చూడనిదేమీ కాదు కానీ.. దాని చుట్టూ భావోద్వేగాలను పండించిన తీరు ప్రత్యేకంగా అనిపిస్తుంది. ప్రేక్షకులను డీప్ గా టచ్ చేసేలా ఆ సన్నివేశాలను హృద్యంగా తీర్చిదిద్దడం.. హీరో హీరోయిన్ల మధ్య బంధాన్ని బాగా ఎలివేట్ చేయడం.. ఒకరి మీద ఒకరికున్న ఇష్టాన్ని.. కుటుంబానికి ఆ వ్యక్తి ఎంత అవసరం.. తనను వాళ్లెంత మిస్సవుతున్నారు అన్నది చూపించడం ద్వారా ప్రేక్షకుల్లో భావోద్వేగాలను పతాక స్థాయికి తీసుకెళ్లాడు దర్శకుడు. దీని వల్ల పతాక సన్నివేశాల్లో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. శివ కార్తికేయన్ సైనికుడి పాత్రలో సిన్సియర్ ఎఫర్ట్ పెట్టగా.. అతణ్ని మించి తన భార్య పాత్రలో సాయిపల్లవి అద్భుతమైన పెర్ఫామెన్స్ ఇవ్వడంతో ఈ కథతో ప్రేక్షకులు ఎమోషనల్ గా బాగా కనెక్ట్ అవ్వడానికి అవకాశం ఏర్పడింది. సాయిపల్లవి వల్లే 'అమరన్' సినిమా స్థాయి పెరిగింది అంటే అతిశయోక్తి కాదు.

హీరోకు సైన్యంలో చేరడం పట్ల ఉన్న ప్యాషన్.. తన కుటుంబం.. అతడి ప్రేమకథ.. అడ్డంకులను దాటి తన ప్రేమను గెలిపించుకునే నేపథ్యంలో 'అమరన్' తొలి గంట ఆసక్తికరంగా సాగుతుంది. పాత్రలను సరిగ్గా ఎస్టాబ్లిష్ చేయడంతో వాటితో ప్రేక్షకులు ట్రావెల్ అవుతారు. సాయిపల్లవి చేసిన ఇందు పాత్ర తెరపై కనిపించిన ప్రతిసారీ ప్రేక్షకులు తెరకు అతుక్కుపోతారు. అంత బాగా ఆ పాత్రను తీర్చిదిద్దారు. ఆ పాత్రలో తన పెర్ఫామెన్స్ కూడా బాగా కుదరడంతో ఆమెతో ముడిపడ్డ సన్నివేశాలన్నీ హైలైట్ అయ్యాయి. మరోవైపు ఆర్మీ నేపథ్యంలో సీన్లు కూడా బాగానే సాగుతాయి. అల్తాఫ్ బాబా అనే ఉగ్రవాదిని హీరో అండ్ టీం మట్టుబెట్టే ఆపరేషన్ గూస్ బంప్స్ ఇస్తుంది. ఐతే ద్వితీయార్ధంలో మాత్రం ఆర్మీ సీన్లు కొంచెం రొటీన్ గా.. మొనాటనస్ గా అనిపిస్తాయి. ఫ్యామిలీ సీన్ల వరకు ఆకట్టుకున్నా.. మిగతా ఎపిసోడ్లు సాధారణంగా సాగడంతో ద్వితీయార్ధం కొంచెం ఎగుడుదిగుడుగా అనిపిస్తుంది. కానీ చివరి అరగంటలో మాత్రం 'అమరన్' గొప్పగా అనిపిస్తుంది. ప్రి క్లైమాక్స్ నుంచే ఎమోషనల్ గా సాగే 'అమరన్' చివర్లో ప్రేక్షకులను కదిలించేస్తుంది. కన్నీళ్లతో ప్రేక్షకులు థియేటర్ నుంచి బయటికి వస్తారు. తెలిసిన కథలా అనిపించినా.. లీడ్ యాక్టర్ పెర్ఫామెన్స్.. సరిగ్గా పండిన భావోద్వేగాల వల్ల 'అమరన్' ఎంగేజింగ్ గా అనిపిస్తుంది. 'మేజర్' స్థాయి హై ఇవ్వకపోయినా.. 'అమరన్' కూడా మంచి సినిమానే.

**నటీనటులు:** శివ కార్తికేయన్ మంచి పెర్ఫామర్ అని మరోసారి రుజువు చేశాడు. నిజంగా ఆర్మీ ఆఫీసర్ అనిపించేలా ఆ పాత్రను పోషించాడు. ఈ క్యారెక్టర్ ద్వారా ఒక వ్యక్తిత్వాన్ని చాటాడు. లుక్ పరంగానే కాక అన్ని విషయాల్లోనూ అతను జాగ్రత్త తీసుకున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com